teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151


# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

## తెలంగాణలో విడుదలైన పదో తరగతి ఫలితాలు

- టెన్త్ ఫలితాల్లోనూ బాలికలదే పైచేయి
- రాష్ట్ర వ్యాప్తంగా 91.31 శాతం విద్యార్థుల ఉత్తీర్ణత
- నిర్మల్ జిల్లాలో 99.09 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత
- వికారాబాద్ జిల్లాలో అత్యల్ప ఉత్తీర్ణత నమోదు

వివరాలు 2 లో..




ములుగు | సంపుటి : 02 | సంచిక : 358 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 1 మే 2024 | పేజీలు : 08 | వెల ‘5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.




## రాష్ట్రంలో జిల్లాల కుదింపుకు యోచనలో రేవంత్ సర్కార్..?

- 33 జిల్లాలను కాస్త 17 జిల్లాలకు కుదించునున్నట్లు రాజకీయంగా వినికిడి
- దీనికి సంబంధించి సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం
- కుదింపు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని నిపుణుల అభిప్రాయం

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 30 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో చిన్న జిల్లాలు ఏర్పడితే, ప్రభుత్వం ప్రజలకు మరింత దగ్గరగా ఉంటుందనే ఉద్దేశంతో మాజీ సీఎం %దీ=ా% అధినేత కేసీఆర్ రాష్ట్రంలోని జిల్లాల సంఖ్యను 31కి పెంచారు. దీని ద్వారా జిల్లా కార్యాలయాలు ప్రజల సమీపానికి వస్తాయని ప్రజల సమస్యలను తీర్చడం మరింత సులువు అవుతుందని ఆయన

మిగతా 2 లో

# రేవంత్‌రెడ్డి మెడకు ఫేక్ వీడియో..?

## రేవంత్‌రెడ్డిపై ఢిల్లీ పోలీసులు కేసులు నమోదు


- మొదట కాంగ్రెస్ పోస్ట్ చేసినట్లు గుర్తించిన పోలీసులు
- ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నోటీసులు జారీ
- హోంమంత్రిత్వ శాఖ ఫిర్యాదుతో ఫేక్ వీడియోపై పోలీసులు దర్యాప్తు



**లోక్ సభ ఎన్నికల వేళ రాజకీయాలు రసవత్తరంగా సాగుతున్నాయి. దేశవ్యాప్తంగా రాజకీయ పార్టీల ప్రచారం హోరెత్తింది. ఈ క్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఫేక్ వీడియో ఒకటి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. అసలు వీడియోను ఎడిట్ చేసి అమిత్ షా రిజర్వేషన్లను తీసివేస్తామని మాట్లాడినట్లుగా రూపొందించారు.**

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 30 (తీన్మార్ న్యూస్):ఈ ఫేక్ వీడియో తెలంగాణ కాంగ్రెస్ పనేనని గుర్తించిన ఢిల్లీ పోలీసులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నోటీసులు జారీ చేసారు. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఫిర్యాదుతో అమిత్ షా ఫేక్ వీడియోపై ఢిల్లీ స్పెషల్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ వీడియో ఏప్రిల్ 23న తెలంగాణ పర్యటించిన సమయంలో

మిగతా 2 లో



## మోదీ బతికి ఉన్నంత వరకు రాజ్యాంగాన్ని కదిలించలేరు

- బీజేపీ రిజ్వేషన్లు రద్దు చేస్తుందన్న వ్యాఖ్యలకు ప్రధాని కౌంటర్
- కాళేశ్వరం అవినీతిని కాంగ్రెస్ తొక్కిపెడుతోంది
- బీఆర్ఎస్ అవినీతి ఢిల్లీ లిక్కర్ స్కామ్ తో తెలిసిపోతుంది
- జహిరాబాద్ సభలో ప్రధాని మోదీ వాఖ్యలు

**మోదీ బతికి ఉన్నంత వరకు రాజ్యాంగాన్ని ఎవరూ కదిలించలేరన్నారు ప్రధాని నరేంద్ర మోదీ. జహిరాబాద్ సభలో మాట్లాడిన మోదీ బీజేపీ అధికారంలోకి వస్తే రిజ్వేషన్లు రద్దు చేస్తుందన్న వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. తాను బతికి ఉన్నంత వరకు దళితులు, ఓబీసీలకు అన్యాయం జరగనియ్యబోనని చెప్పారు.**

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 30 (తీన్మార్ న్యూస్): ముస్లీం రిజర్వేషన్లను అమలయ్యే ప్రసక్తే లేదన్నారు. రిజర్వేషన్లపై ఫేక్ వీడియోలనురిలజ్ చేసిన వారిని వదిలి పెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు మోదీ. కాంగ్రెస్ నిజస్వరూపాన్ని బయటపెడతామన్నారు. తమకు రాజ్యాంగమే ధర్మ గ్రంథమన్నారు. గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు రాజ్యాంగాన్ని అంబారీపై ఊరేగించానని చెప్పారు. మూడోసారి అధికారంలోకి వచ్చాక 75 స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా

మిగతా 2 లో


## రామప్ప శివుడి సాక్షిగా పంద్రాగస్టులోగా రుణమాఫీ చేస్తా

- కేసీఆర్ కుట్రలను చూసే కోదండరాం, కమ్యూనిస్ట్ లు కాంగ్రెస్ కు మద్దతు పలికాయి
- ఎన్నికల ప్రచారంలో భాగంగా సిఎం రేవంత్‌రెడ్డి వాఖ్యలు



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 30 (తీన్మార్ న్యూస్): బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై విమర్శలు గుప్పించారు సీఎం రేవంత్ రెడ్డి. అధికారం కోసం బీజేపీ రాముడ్ని కూడా వదలటం లేదని విమర్శించారు. దేవుడు గుడిలో ఉండాలి, భక్తి గుండెల్లో ఉండాలని అన్నారు. గుండు, అరగుండు ఇద్దరూ బస్టాండ్లలో దేవుడి బొమ్మ

మిగతా 2 లో




## ఉస్మానియా యూనివర్సిటీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డ రేవంత్

- మూడు రోజులగా జరుగుతున్న ప్రచారంపై ఎక్స్ వేదికగా స్పందించిన రేవంత్ రెడ్డి
- గతంలో కూడా ఇలాంటి సర్క్యులర్ వచ్చింది
- దివాళా కోరు ప్రచారం కేసీఆర్ దిగజారుడుతనానికి పరాకాష్ట.. ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి పోస్ట్


.. వివరాలు 2లో



## ఖమ్మం కాంగ్రెస్ లో కొలిక్కి రాని అసంతృప్తి రాగాల సమస్య

ముగ్గురిని కాదని మరో వ్యక్తికి టికెట్ ఇచ్చినందుకు అసంతృప్తిలో నేతలు

.. వివరాలు 2లో



## పదోతరగతి పరీక్షల్లో ఫెయిల్ఐన విద్యార్థులకు అప్డేట్

- సప్లిమెంటరీ పరీక్షలకు తేదీలను వెల్లడించిన విద్యాశాఖ
- జూన్ 3 నుంచి 13 వరకు సప్లిమెంటరీ పరీక్షలు
- రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ ఫలితాలతో సంబంధం లేకుండా పరీక్షకు అవకాశం

**తెలంగాణలో పదోతరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలు ఏప్రిల్ 30న విడుదలైన సంగతి తెలిసిందే. విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం ఫలితాలను విడుదల చేశారు. అయితే ఫలితాల వెల్లడి సమయంలోనే పదోతరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించిన తేదీలను విద్యాశాఖ వెల్లడించింది.**

హైదరాబాద్, ఏప్రిల్ 30 (తీన్మార్ న్యూస్): దీనిప్రకారం జూన్ 3 నుంచి 13 వరకు పదోతరగతి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. ఆయాతేదీల్లో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ ఫలితాలతో సంబంధం లేకుండా పరీక్షల్లో ఫెయిల్

మిగతా 2 లో

## ఓయూ సెలవులపై రాజేసుకుంటున్న రాజకీయం

**బీఆర్ఎస్ పార్టీ ట్విట్టర్ వేదికగా రేవంత్ పోస్టుకు కౌంటర్**

- ముచ్చట్లు నీళ్లు, కరెంట్ కోసం ధర్నా చేస్తున్న విద్యార్థులకు చెప్పు
- మీ హామీలలాగే సోషల్ మీడియా పోస్టులు కూడా ఫేక్ అంటూ కెసిఆర్ విమర్శలు



హైదరాబాద్, ఏప్రిల్ 30 (తీన్మార్ న్యూస్): మాజీ సీఎం కేసీఆర్‌ను చూస్తే గోబెల్ మళ్లీ పుట్టాడనిపిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్వీట్ చేసిన సంగతి తెలిసిందే. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న 2023 మే లో కూడా యూనివర్సిటీ చీఫ్ వార్డెన్ వేసవి సెలవులకు సంబంధించి, నెల రోజుల పాటు హాస్టళ్లు, మెస్‌లు మూసివేయడం గురించి ఇటువంటి నోటీసునే జారీ చేశారు. అని ట్వీట్ చేశారు. దీనిపై బీఆర్ఎస్ పార్టీ ట్విట్టర్ వేదికగా సంచలన కౌంటర్ ఇచ్చింది. అబద్ధానికి అంగీ లాగు వేస్తే అది నువ్వే రేవంత్ రెడ్డి. గుంపు

మిగతా 2 లో

## ఒక్కరోజే రెండు కోట్ల రూ. సీజ్

- ఎన్నికల వేళ సోదాలు ముమ్మరం చేసిన పోలీసులు
- పోలింగ్ నాటికి భారీగా నగదు పట్టుబడవచ్చని అధికారుల అంచనా



.. వివరాలు 2లో

# మోదీ బతికి ఉన్నంత వరకు రాజ్యాంగాన్ని కదిలించలేరు

**మొదటి పేజీ తరువాయి**

నిర్వహిస్తామని చెప్పారు. కాంగ్రెస్ బీసీల రిజర్వేషన్లు తీసేసి ముస్లింలకు ఇచ్చిందన్నారు ప్రధాని మోదీ. కాంగ్రెస్ మళ్లీ పాతరోజులను తేవాలని చూస్తుంది. ఎస్సీ వర్గీకరణకు బీజేపీ కట్టుబడి ఉంది. కానీ కాంగ్రెస్ వ్యతిరేకిస్తోంది. మాదిగలకు తప్పకుండా న్యాయం చేస్తాం. లింగాయత్ రిజర్వేషన్లకు కాంగ్రెస్ వ్యతిరేకం కానీ ముస్లిం రిజర్వేషన్లకు అనుకూలం. రాజ్యాంగంపై కాంగ్రెస్ కు మొదటి నుంచి చిన్నచూపే. ఎమర్జెన్సీ విధించిన చరిత్ర కాంగ్రెస్ దే. నెహ్రూ, ఇందిర రాజ్యాంగాన్ని పదే పదే అవమానించారు. కాంగ్రెస్ నేతలు రాజకీయ అవసరాలకు రాజ్యాంగాన్ని వాడుకుంటున్నారని విమర్శించారు మోదీ. బీఆర్ఎస్ అవినీతి ఢిల్లీ లిక్కర్ స్కామ్ తో తెలిసిపోతుందన్నారు మోదీ. లిక్కర్ స్కామ్ లో బీఆర్ ఎస్ నేతలు ఉన్నారు. లిక్కర్ స్కామ్ లో ఉన్న ఆప్ తో కాంగ్రెస్ పొత్తులో ఉంది. గతంలో ఓటుకు నోటు కేసును బీఆర్ఎస్ తొక్కిపెట్టింది. ఇపుడు కాళేశ్వరం అవినీతిని కాంగ్రెస్ తొక్కి పెడుతోంది. కాంగ్రెస్ రైతు రుణమాఫీ వరిపై రూ. 500 బోనస్ ఏమైంది? మళ్లీ పాతరోజులను తేవాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. గతంలో బీఆర్ఎస్, ఇపుడు కాంగ్రెస్ తెలంగాణను దోచుకుంటున్నాయి. తెలంగాణలో అవినీతి అంతం కావాలంటే బీజేపీ రావాల్సిందేని మోదీ చెప్పారు. కేంద్రంలో కాంగ్రెస్ వస్తే వారసత్వ పన్ను వేస్తుందన్నారు ప్రధాని మోదీ. మీరు జీవితాంతం సంపాదించుకున్న ఆస్తులపై కాంగ్రెస్ కన్నేసిందన్నారు . వారసత్వ ఆస్తులపై 55 శాతం పన్ను వేసేందుకు కాంగ్రెస్ కుట్రచేస్తోందని ఆరోపించారు. మీ ఆస్తులను మీ పిల్లలకు కాకుండా చేయడానికి కాంగ్రెస్ కుట్ర చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఇపుడు ఆర్ఆర్ ట్యాక్స్ పై చర్చ జరుగుతోందన్నారు మోదీ. ఆర్ ఆర్ ట్యాక్స్ గురించి ఆలోచించకుంటే ఐదేళ్లలో ఆగమైతని అన్నారు. ఆర్ఆర్ అంటే ఎవరో మీకు ఇప్పటికే అర్థమై ఉంటుందని చెప్పారు. ఆర్ఆర్ ట్యాక్స్ తో వ్యాపార వేత్తలు ఇప్పటికే నష్టపోయారని చెప్పారు. కాంగ్రెస్ వారసత్వ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు మోదీ.

# ఓయూ సెలవులపై రాజేసుకుంటున్న రాజకీయం

**మొదటి పేజీ తరువాయి**

మేస్త్రి గోబెల్స్ గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. ముఖ్యమంత్రి పదవిలో ఉండి ఒక సోషల్ మీడియా ట్రోల్ లాగా ఫేక్ సర్క్యులర్ పోస్ట్ చేయడానికి కొంచెమైనా సిగ్గు, శరం, మానం, అభిమానం ఉండాలని విమర్శించింది. విద్యార్థులకు కనీసం నీళ్లు, కరెంట్ ఇవ్వడం చేతకాని దద్దమ్మవి నువ్వు, వెళ్ళి నీ ఫేక్ ముచ్చట్లు ఓయూలో నీళ్లు, కరెంట్ కోసం ధర్నా చేస్తున్న విద్యార్థులకు చెప్పు, నిన్ను ఉరికిస్తరు.. అని పేర్కొంది. మీ హామీలు ఫేక్, మీ పాలన ఫేక్, మీ మాటలు ఫేక్.. చివరికి మీ సోషల్ మీడియా పోస్టులు కూడా ఫేక్.. అని ఆరోపించింది. ప్రజలను మోసం చేసి గద్దెనెక్కి 6 నెలలు కూడా కాలే.. అప్పుడే సోషల్ మీడియాలో ఫేక్ సర్క్యులర్స్ పోస్ట్ చేసే స్థాయికి దిగజారావంటే.. ఎంత అభద్రభావంతో బ్రతుకుతున్నావో అర్థమవుతుందని విమర్శించింది. బుకాయించి, దబాయించి పాలన సాగిద్దాం అనుకుంటే ప్రజలు నీ లాగుల తొండలు ఇడుస్తరు.. ఖబడ్దార్! అని తీవ్రస్థాయిలో విమర్శించింది.

## ఉస్మానియా యూనివర్సిటీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డ రేవంత్

హైదరాబాద్, ఏప్రిల్ 30 (తీన్మార్ న్యూస్): నీరు, విద్యుత్ కొరత కారణంగా తెలంగాణలోని ఉస్మానియా యూనివర్శిటీ మూసివేస్తున్నారన్న ప్రచారాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిప్పికొట్టారు. కేసీఆర్ను చూస్తే గోబెల్ మళ్లీ పుట్టాడనిపిస్తోందని విమర్శలు చేశారు. వెళ్లి ప్రతి చోట ఉస్మానియా యూనివర్శిటీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గత రెండు మూడు రోజుల నుంచి జరుగుతున్న ప్రచారంపై ఎక్స్(గతంలో ట్విటర్) వేదికగా స్పందించిన రేవంత్ రెడ్డి గతంలో కూడా వేసవి సెలవులు సమయంలో ఇలాంటి సర్క్యులర్ వచ్చిందని అన్నారు. అదేదో ఇప్పుడే వచ్చినట్టు కొందరు పనిగట్టుకొని ప్రచారం చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో రేవంత్ రెడ్డి చేసిన పోస్టులో ఏమన్నారంటే మొన్న సూర్యాపేటలో, నిన్న మహబూబ్ నగర్లో, ఈ రోజు ఉస్మానియా యూనివర్సిటీకి సంబంధించి తప్పుడు సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి శాయశక్తులా ప్రయత్నిస్తున్నాడు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న 2023 మే లో కూడా యూనివర్సిటీ చీఫ్ వార్డెన్ వేసవి సెలవులకు సంబంధించి, నెల రోజుల పాటు హాస్టళ్లు, మెస్లు మూసివేయడం గురించి నోటీసునే జారీ చేశారు. (తేదీ 12-05-2023 నుంచి 05-06-2023 వరకు). అందులో కూడా విద్యుత్, నీటి కొరతల గురించి ప్రస్తావించారు. కాంగ్రెస్ వచ్చాకే యూనివర్సిటీ మూసేస్తున్నట్టు దిక్కుమాలిన దివాళా కోరు ప్రచారం చేయడం కేసీఆర్ దిగజారుడుతనానికి పరాకాష్ట. అని రేవంత్ విమర్శలు చేశారు.

# రామప్ప శివుడి సాక్షిగా పంద్రాగస్టులోగా రుణమాఫీ చేస్తా

**మొదటి పేజీ తరువాయి**

చూపించి డబ్బు అడుక్కున్నట్లు రాముడితో రాజకీయం చేస్తున్నారని అన్నారు. రిజర్వేషన్ రద్దు చేసేందుకు మోడీ, అమిత్ శాలు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగాన్ని సవరించేందుకే ఈసారి 400సీట్లు నినాదంతో వస్తున్నారని తెలిపారు. ఈసారి బీజేపీ వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు రద్దు చేస్తారని బీజేపీని ఓడిస్తే మన రిజర్వేషన్లు కొనసాగుతాయని తెలిపారు. ఎన్నికలయిన వెంటనే మోదీ దళితులు, బలహీన వర్గాల మీద సర్జికల్ స్ట్రైక్స్ చేస్తారని ఆరోపించారు. కేసీఆర్ బస్సు యాత్ర చూస్తే తిక్కలోడు తిరణాలకు పోయినట్లు ఉందని విమర్శించారు. కరీంనగర్, పాలమూరును కేసీఆర్ వాడుకొని వదిలేసారని ఆరోపించారు. కేసీఆర్, బీజేపీతో కుమ్మక్కయ్యాడని ఏనాడో చెప్పినాని తెలిపారు. కేసీఆర్ ను ఇండియా కూటమిలోకి రానియ్యమని వెల్లడించారు. కేసీఆర్ ఇంటి మీద వాలిన కాకిని కూడా మా ఇంటి మీద వాలనియమని అన్నారు. కేసీఆర్ కుట్రలను చూసే కోదండరాం, కమ్యూనిస్ట్ పార్టీలు కాంగ్రెస్ కు మద్దతు పలికాయాని తెలిపారు. రామప్ప దేవాలయంలో ఉన్న శివుడి సాక్షిగా పంద్రాగస్టులోగా రైతు రుణమాఫీ చేస్తానని ప్రకటించారు సీఎం రేవంత్ రెడ్డి.

# పదోతరగతి పరీక్షల్లో ఫెయిల్ ఐన విద్యార్థులకు అప్డేట్

**మొదటి పేజీ తరువాయి**

అయినా విద్యార్థులందరూ సప్లిమెంటరీ పరీక్షలకు ఫీజు చెల్లించి, పరీక్షలకు హాజరుకావాలని విద్యాశాఖ సూచించింది. విద్యార్థులు మే 16 వరకు సప్లిమెంటరీ పరీక్షల ఫీజు చెల్లించవచ్చు. పదోతరగతి ఫలితాలపై ఏమైనా అనుమానాలుంటే రీకౌంటింగ్ దరఖాస్తు చేసుకోవచ్చు. ఇందుకోసం రూ.500 ఫీజు చెల్లించాలి. ఇక రీవెరిఫికేషన్, డూప్లికేట్ క్వశ్చన్ పేపర్స్ కోసం ఒక్కో సబ్జెక్టుకు రూ.1000 చెల్లించాల్సి ఉంటుంది. మే 15 లోగా నిర్ణీత ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. విద్యార్థులు సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులతో సంతకం చేయించిన దరఖాస్తులో హాల్టికెట్లు జతపరిచి డీఈవో ఆఫీస్కు పంపించాల్సి ఉంటుంది. అక్కడ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్లో మాత్రమే వీటిని ఇవ్వాల్సి ఉంటుంది. కొరియర్, పోస్టు చేసిన దరఖాస్తులు స్వీకరించేది లేదని అధికారులు తేల్చి చెప్పేశారు.

## తెలంగాణలో విడుదలైన పదో తరగతి ఫలితాలు

హైదరాబాద్, ఏప్రిల్ 30 (తీన్మార్ న్యూస్): తెలంగాణ పదో తరగతి ఫలితాలు విడుదలయ్యాయి. ఉదయం 11 గంటలకు విద్యాశాఖ సెక్రటరీ బుర్రా వెంకటేశం ఫలితాలను విడుదల చేశారు. విద్యార్థులు ఫలితాలను పదోతరగతి పరీక్షల బోర్డు అధికారిక వెబ్ సైట్ https://results.bsetelangana.org/ లో చెక్ చేసుకోవచ్చు. 91.31 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. టెన్త్ ఫలితాల్లోనూ బాలికలే అత్యధిక ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. టెన్త్ ఫలితాల్లో బాలికలు 93.23 శాతం ఉత్తీర్ణులవ్వగా, 89.42 శాతం మంది బాలురు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. 3,927 స్కూళ్లలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణులైనట్లు పేర్కొన్నారు. కాగా.. పదోతరగతి పరీక్షల్లో ఎక్కువ మంది విద్యార్థులు లెక్కలు, సైన్స్ సబ్జెక్టుల్లోనే ఫెయిల్ అయినట్లు చెప్పారు. 6 స్కూళ్లలో జీరో ఫలితాలు వచ్చాయని, ఆ స్కూళ్లన్నీ ప్రైవేటు విద్యాసంస్థలేనని పేర్కొన్నారు. 8,883 మంది విద్యార్థులకు 10/10 GPA వచ్చినట్లు వివరించారు. పదోతరగతి ఫలితాల్లో నిర్మల్ జిల్లా విద్యార్థులు సత్తాచాటారు. నిర్మల్ జిల్లాలో 99.09 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు విద్యాశాఖ సెక్రటరీ వెల్లడించారు. వికారాబాద్ జిల్లాలో అత్యల్ప ఉత్తీర్ణత నమోదైనట్లు తెలిపారు. ఈ జిల్లాలో 65.10 శాతం మంది విద్యార్థులే ఉత్తీర్ణులయ్యారు. ఫెయిలైన విద్యార్థులకు జూన్ 3 నుంచి 13 వరకూ అడ్వాన్స్ డ్ సప్లిమెంటరీ పరీక్షలు ఉంటాయని తెలిపారు. పది పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా.. మళ్లీ పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. 2023-24 విద్యాసంవత్సరానికి గాను మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకూ టెన్త్ పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షలకు 5 లక్షల 8 వేల 385 మంది స్టూడెంట్స్ హాజరయ్యారు. వీరిలో 2 లక్షల 57 వేల 952 మంది బాలురు, 2 లక్షల 50 వేల 433 మంది బాలికలున్నారు. ఇక ఈ ఏడాది నుంచి తెలంగాణ టెన్త్ మార్క్స్ మెమోలపై విద్యాశాఖ పర్మినెట్ ఎడ్యుకేషన్ నెంబర్ (P.E.N) ను ముద్రించనుంది. 11 అంకెలతో ముద్రించే ఈ నంబర్ సెక్యూరిటీ ఫీచర్లను కలిగి ఉంటుంది.

# రేవంత్‌రెడ్డి మెడకు ఫేక్ వీడియో..?





**మొదటి పేజీ తరువాయి**

అమిత్ షా మాట్లాడినప్పటిగా గుర్తించారు. రాజ్యాంగానికి విరుద్ధంగా కల్పించిన మతపరమైన రిజర్వేషన్లను రద్దు చేస్తామని అమిత్ షాను మాట్లాడారు. కానీ మొత్తం రిజర్వేషన్లనే రద్ద చేస్తామని అన్నట్లుగా వీడియో సృష్టించారు. అమిత్ షా ఫేక్ వీడియోను తెలంగాణ కాంగ్రెస్ మొదట సోషల్ మీడియాలో పోస్ట్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో టిపిసిసి అధ్యక్షుడు, సీఎం రేవంత్ రెడ్డికి సమన్లు జారీ చేసారు. ఐటీ చట్టం సెక్షన్ 66సితో పాటు ఇండియన్ పీనల్ కోడ్ (ఐపిసి) 153, 153ఏ, 465, 469, 171 సెక్షన్ల కింద కేసు నమోదు చేసారు డిల్లీ పోలీసులు. ఈ సెక్షన్లు ఎలాంటి నేరాలను సూచిస్తాయి ఎలాంటి శిక్షలు విధిస్తారో తెలుసుకుందాం.

**ఐపిసి సెక్షన్ 153**

ఉద్దేశపూర్వకంగా ఇతరులను రెచ్చగొట్టేలా వ్యవహరించడం తద్వారా అల్లర్లను సృష్టించేలా కుట్రలు చేస్తే ఈ సెక్షన్ కింద కేసు నమోదు చేస్తారు. ఈ కేసులో మూడేళ్ల జైలుశిక్ష, లక్ష రూపాయల జరిమానా విధించే అవకాశాలుంటారు.

**ఐపిసి సెక్షన్ 153ఏ**

మనుషులు, సమూహాల మధ్య వైషమ్యాలు, విబేధాలు సృష్టించేలా వ్యవహరించినా, మాట్లాడినా ఈ సెక్షన్ ఉపయోగిస్తారు. వివిధ మతాలు, జాతులు, భాష, ప్రాంతీయ సమూహాలు, కులాలు లేదా వర్గాల మధ్య శత్రుత్వం పెంచేలా వ్యవహరిస్తే ఈ సెక్షన్ ఉపయోగిస్తారు. దీని కింద ఏడాది జైలు శిక్ష, జరిమాన్నావిధించే అవకాశం వుంటుంది.

**ఐపిసి సెక్షన్ 465**

వ్యక్తులు లేదా సంస్థల పరువు తీసేలా వ్యవహరిస్తే ఈ సెక్షన్ ఉపయోగిస్తారు. ఉద్దేశపూర్వకంగా ఎలక్ట్రానిక్ రికార్డులు ఫోర్జరీ చేసి ప్రతిష్టకు భంగం కలిగించేలా వ్యవహరిస్తే ఈ కేసు పెడతారు. దీని కింద మూడేళ్ల జైలు శిక్ష, జరిమానా విధించవచ్చు.

**ఐపిసి సెక్షన్ 465**

ఎవరి వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి ఫోర్జరీ చేస్తే ఈ సెక్షన్ కింద కేసు నమోదు చేస్తారు. ఇది పూర్తిగా హక్కులకు సంబంధించినది. ఇది బెయిలబుల్ నేరం. గరిష్టంగా రెండేళ్ల జైలుశిక్ష, జరిమానా విధించవచ్చు.

**ఐపిసి సెక్షన్ 171జి**

ఇది ఎన్నికలకు సంబంధించిన సెక్షన్. ఓటర్లను ప్రభావితం చేసేలా, ఎన్నికల ఫలితాన్నిఎఫెక్ట్ చేసేలా తప్పుడు ప్రచారం చేస్త ఈ సెక్షన్ ఉపయోగిస్తారు. దీని కింద కేవలం జరిమానా విధిస్తారు. శిక్ష వుండదు.

**ఐటీ యాక్ట్ సెక్షన్ 66సి**

ఆన్ లైన్ లో మోసపూరితంగా వ్యవహరించిన వారిపై ఈ సెక్షన్ ఉపయోగిస్తారు. ఇతరుల పరువుకు భంగం కలిగించినా, తప్పుడు ప్రచారం చేసినా ఈ సెక్షన్ కింద కేసు పెడతారు. మూడేళ్ల జైలుశిక్ష, లక్ష రూపాయల జరిమానా విధించే అవకాశం వుంటుంది.

తెలంగాణ సీఎం రేవంత్ తో పాటు రాష్ట్ర కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జ్ మన్నె సతీష్ కు కూడా డిల్లీ పోలీసులు నోటీసులు జారీ చేసారు. మే 1న విచారణకు హాజరు కావాల్సిందిగా పోలీసులు కోరినట్లు సమాచారం. అయితే తనకు డిల్లీ పోలీసులు నోటీసులు ఇవ్వడంపై రేవంత్ ఘాటుగా స్పందించారు. బిజెపిని ప్రశ్నిస్తున్నందుకే తనకు నోటీసులు ఇచ్చారన్నారు. ఎన్నికల రాగానే ఈడి, ఇన్ కమ్ ట్యాక్స్, సిబిఐ వస్తుంటారని ఇప్పుడు డిల్లీ పోలీసులు వచ్చారన్నారు. సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టినందుకు తెలంగాణ సీఎంను అరెస్ట్ చేస్తామని బెదిరిస్తున్నారు. కానీ ఇలాంటివాటికి తాను భయపడే రకం కాదన్నారు రేవంత్ రెడ్డి.

# ఖమ్మం కాంగ్రెస్ లో కొలిక్కి రాని అసంతృప్తి రాగాల సమస్య



**ముగ్గురిని కాదని మరో వ్యక్తికి టికెట్ ఇచ్చినందుకు అసంతృప్తిలో నేతలు**

**ఖమ్మం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మధ్య గొడువలు**

**కార్యకర్తల సమావేశంలో రసాభాస**

**మూడు వర్గాలుగా విడిపోయి, ఒక వర్గం పై ఇంకో వర్గం విమర్శలు**

ఖమ్మం, ఏప్రిల్ 30 (తీన్మార్ న్యూస్): మూడు వర్గాలుగా విడిపోయింది ఖమ్మం కాంగ్రెస్ పార్టీ. వచ్చే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ టికెట్ కు భారీ డిమాండ్ వచ్చిన సంగతి తెలిసిందే. ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ టికెట్ తమకు కావాలంటే తమకు కావాలని ఆ జిల్లాలోని డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు పొంగులేటి, తుమ్మల కోరారు. కానీ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మాత్రం ముగ్గురి డిమాండ్లను పక్కకు పెట్టి మరో వ్యక్తికి ఇచ్చింది. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా రఘురాం రెడ్డిని ఫైనల్ చేశారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, విక్టరీ వెంకటేష్ కు దగ్గరి బంధువు రఘురాం రెడ్డి. ఈ తరుణంలోనే కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా రఘురాం రెడ్డిని గెలిపించేందుకు డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు పొంగులేటి, తుమ్మల ఏకమై ప్రచారం చేస్తున్నారు. కానీ ఖమ్మం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మధ్య గొడువలు జరుగుతున్నాయి. తాజాగా నిర్వహించిన ఖమ్మం కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో రసాభాస చోటు చేసుకుంది. ఖమ్మం కాంగ్రెస్ నేతలు మూడు వర్గాలుగా విడిపోయి, ఒక వర్గం పై ఇంకొక వర్గం విమర్శలు చేసుకుంటున్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఎంత నచ్చచెప్పినా కార్యకర్తలు మాత్రం వినడం లేదు. ఇదే పరిస్థితి ఖమ్మంలో కొనసాగితే కాంగ్రెస్ కు ఓటమి తప్పదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# హైదరాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జీగా మాజీ గవర్నర్‌కు బాధ్యతలు

### డబుల్ డిపాజిట్ సీట్లే లక్ష్యంగా బీజేపి కీలక నిర్ణయం




హైదరాబాద్, ఏప్రిల్ 30 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో డబుల్ డిపాజిట్ సీట్లే లక్ష్యంగా దూసుకోతున్న బీజేపీ మరో కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ మాజీ గవర్నర్, బీజేపీ స్టార్ క్యాంపెయినర్ తమిళి సైకి హైదరాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జీగా బాధ్యతలు అప్పగించింది. అయితే, తమిళి సైకి తొలుత సికింద్రాబాద్ పార్లమెంట్ బాధ్యతలు ఇవ్వగా సమీక్ష అనంతరం ఆమెను హైదరాబాద్ సెగ్మెంట్ ఇన్‌చార్జీగా నియమించారు. దీంతో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం పూర్తయ్యే వరకు ఆమె హైదరాబాద్ లోనే ఉండనున్నారు. బీజేపీ స్టార్ క్యాంపెయినర్‌గా ఉన్న నేపథ్యంలో హైదరాబాద్‌తో పాటు అవసరానికి అనుగుణంగా ఇతర పార్లమెంట్ సెగ్మెంట్లలోనూ ప్రచారం నిర్వహించేలా బీజేపీ కార్యాచరణ రూపొందించింది. కాగా ఎంఐఎం కంచుకోటను బద్దలు కొట్టాలనే లక్ష్యంతో ఎవరూ ఊహించన విధంగా కనీసం పార్టీ సభ్యత్వం లేని మహిళకు బీజేపీ హైదరాబాద్ ఎంపీ టికెట్ ఇచ్చింది. ఎంఐఎం చీఫ్, సిట్టింగ్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీని ఢీకొట్టేందుకు విరంచి హాస్పిటల్ ఎండీ మాధవీలతను బరిలోకి దించింది. బీజేపీ వ్యూహానికి తగ్గట్లే ఆమె ఓవైసీతో హెూరాహెూరీగా పోరాడుతోంది. ఇదిలా ఉండగానే ఇప్పుడు తమిళి సైని హైదరాబాద్ ఇన్‌ఛార్జ్‌గా బీజేపీ నియమించడం హాట్ టాపిక్‌గా మారింది.

# కొడుకు మీద కోపంతో కొండగట్టు దేవస్థానానికి ఆస్తి సమర్పణ

**కొడుకులు సరిగా చూసుకోవట్లేదంటూ ఓ తండ్రి ఆవేదన**

**ఆస్తి పత్రాలను కొండగట్టు హుండీలో వేసేందుకు యత్నం**

**పూజారుల అభిప్రాయంతో అంజన్న పేరున పట్టా చేయిస్తానన్నట్లు సమాచారం**



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 30 (తీన్మార్ న్యూస్): కొడుకులు తనను సరిగా చూసుకోవట్లేదని తన యావదాస్తిని దేవుడికి సమర్పించేందుకు సిద్ధమయ్యాడు ఓ తండ్రి. సిద్దిపేట జిల్లా చిన్న కోడూరు మండల పరిధిలోని అలీపూర్ కు చెందిన బాలయ్య అనే వ్యక్తి తన ఆస్తి మొత్తాన్ని కొండగట్టు అంజన్నకు ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. కొడుకులు తనకు అన్నం పెట్టట్లేదని, సరిగా చూసుకోవట్లేదని ఆయన మనస్థాపానికి గురయ్యారు. దీంతో తన యావదాస్తిని కొండగట్టు అంజన్నకు సమర్పించేందుకు సిద్ధమయ్యారు. కొండగట్టుకు చేరుకుని అనంతరం తనతో పాటు తీసుకువచ్చిన తన ఆస్తికి సంబంధించిన పత్రాలను కొండగట్టు దేవస్థానంలోని హుండీలో వేయాలనుకున్నారు. అయితే, చివరి నిమిషంలో ఆ హుండీలో వేస్తే ఆ ఆస్తి అంజన్నకి చెల్లదని పూజారులు తెలిపారు. దీంతో ఆయన తన ఆస్తి పత్రాలను హుండీలో వేసే ఆలోచనను విరమించుకున్నారు. తన ఆస్తిని కొండగట్టు అంజన్న పేరుతో పట్టా చేయిస్తానని, అందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరారు.

# రాష్ట్రంలో జిల్లాల కుదింపుకు యోచనలో రేవంత్ సర్కార్..?

**మొదటి పేజీ తరువాయి**

భావించారు. ఈ మేరకే తెలంగాణ ఏర్పడే నాటికి ఉన్న 10 జిల్లాలను విభజించి 31కి పెంచారు. ఈ పునర్ వ్యవస్థీకరణ వల్ల ప్రజాపాలన సులభతరం కావడమే కాకుండా అభివృద్ధి కోసం జిల్లాల వారీగా నిధులు కూడా వచ్చాయి. అయితే, సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లాల సంఖ్యను తగ్గించాలనే ప్రయత్నం చేస్తున్న విషయం తెలిసిందే. రాష్ట్రంలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని ఇటీవల రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలోనే కేసీఆర్ ఏర్పాటు చేసిన జిల్లాలను కూడా కుదించి కేవలం 17 జిల్లాలను ఉంచాలనే ఆలోచన రేవంత్ ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి పలు జిల్లాలను రేవంత్ తొలగించనున్నారని సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతోంది. కొమురంభీం జిల్లా, జనగామ, మంచిర్యాల, హన్మకొండ, నిర్మల్, ములుగు, జగిత్యాల, సంగారెడ్డి, సిద్దిపేట, జోగులాంబ గద్వాల, భద్రాద్రి కొత్తగూడెం, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, జయశంకర్ భూపాలపల్లి, వికారాబాద్, నారాయణపేట, వనపర్తి జిల్లాలను రేవంత్ తొలగించనున్నట్లు సమాచరం. అయితే, జిల్లాల కుదింపు అనే ఈ నిర్ణయం తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసి అల్లకల్లోలం సృష్టించనుందని పలువురు విశ్లేషకులు చెబుతున్నారు. జిల్లాల పునర్విభజన చేయాలంటే కొత్తగా కేంద్రం నుండి, రాష్ట్రపతి నుండి కొత్త జోనల్ వ్యవస్థకు ఆమోదముద్ర తీసుకోవాలి. దీనికి చాలా సమయం కూడా పడుతుంది. అయితే, అవకతవక నిర్ణయం ఫలించనుందా అనేది వేచి చూడాల్సిన విషయం.

# ఒక్కరోజే రెండు కోట్ల రూ. సీజ్

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 30 (తీన్మార్ న్యూస్)::పార్లమెంటు ఎన్నికలకు పోలింగ్ దగ్గరపడుతున్న వేళ తెలంగాణలో పోలీసులు అలర్టయ్యారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్టులతోపాటు పోలీసులు సోదాలు తీవ్రం చేశారు. కొద్దిరోజులుగా నేతలు ఎవరూ ప్రచారంలోకి దిగకపోవడంతో సైలెంట్ అయ్యారు. తాజాగా సోమవారం ఒక్కరోజు సైబరాబాద్ పరిధిలో దాదాపు రెండు కోట్ల రూపాయలను సీజ్ చేశారు పోలీసులు. సైబరాబాద్ పరిధిలో ఎస్ఓటీ టీమ్స్ తమ సిబ్బందితో కలిసి 8 ప్రదేశాల్లో దాదాపు కోటి 96 లక్షల రూపాయలను పట్టుకున్నారు. పక్కా సమాచారంతో మనీని సీజ్ చేశారు. ఈ క్రమంలో ప్రతీ ఏరియాలోనూ పోలీసులు భారీ మోహరించారు. కొన్ని ప్రాంతాల్లో సోదాలు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. కొన్నిచోట్ల ప్రయాణికుల బ్యాగులను క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. బషీరాబాద్-74 లక్షలు, కొత్తూరు పోలీసుస్టేషన్ పరిధి- 34 లక్షలు, మాదాపూర్ %-% 21 లక్షలు, చందానగర్- 19 లక్షలు, రాజేంద్రనగర్- 15లక్షలు, నార్సింగ్-11 లక్షలు, బాలానగర్- 5లక్షలు మోకిల పోలీసుస్టేషన్ పరిధిలో ఓ కారులో సోదాలు చేస్తుండగా దాదాపు 15 లక్షలు రూపాయలు పట్టబడ్డాయి. పోలింగ్ అయ్యేనాటికి భారీగా నగదు పట్టుబడవచ్చని అధికారులు భావిస్తున్నారు.



తీన్మార్
తెలుగు దినపత్రిక

## యువభారత్... వృద్ధ పాలకులు

భారత జనాభా 140 కోట్లకు చేరింది. ప్రపంచంలోనే ఎక్కువ జనాభా ఉన్న దేశంగా గుర్తింపు పొందింది. ఇక ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం కూడా మనదే. ఇక జనాభా అత్యధికంగా ఉన్న యువ భారత్‌కు కొదువలేదు. మొత్తం జనాభాలో 65 శాతం మంది 35 ఏళ్లలోపు వారే. సగటు వయసు 29 కన్నా తక్కువగా ఉంది. అందుకే భారత్‌ను యువ దేశం అని పిలుస్తారు. దేశం యువతది.. కానీ పాలకులు మాత్రం వృద్ధులు. 20 ఏళ్లుగా ఎన్నికైన ఎంపీల వయసు పరిశీలిస్తే ఈ విషయం తెలుస్తుంది. స్వతంత్ర భారత దేశంలో ఇప్పటి వరు 17 లోక్‌సభలు పూర్తయ్యాయి. అంటే 17సార్లు లోక్‌సభకు ఎన్నికలు జరిగాయి. ప్రస్తుతం 18వ లోక్‌సభకు ఎన్నికలు జరుగుతున్నాయి. 1999లో 13వ లోక్‌సభ నుంచి 2019లో జరిగిన 19వ లోక్‌సభ వరకూ ఎంపికైన ఎంపీల సగటు వయసు 50 ఏళ్లు దాటింది. 2014, 2019 ఎన్నికల్లో ఎంపీలు అయిన వారిలో సగటు వయసు ఏకంగా 55 ఏళ్లు దాటింది. భారత దేశంలో ఎంపీగా పోటీ చేయడానికి అర్హత వయసును రాజ్యాంగం 25 ఏళ్లుగా నిర్ధారించింది. అయినా ఎన్నిక అవుతున్న వారు మాత్రం 50 ఏళ్లుదాటిన వారే కావడం గమనార్హం. వయసు మళ్లినవారు ఎక్కువవుతున్న కొద్దీ.. యువ ఎంపీల ప్రాధాన్యం తగ్గుతోంది. 17వ లోక్‌సభకు ఎన్నికైన అత్యంత పెద్ద వయస్కుడైన ఎంపీ షఫీకర్ రెహ్మాన్ బార్క్. ఈయన ఉత్తర ప్రదేశ్‌లోని సంభాల్ నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు. ఇక ఈ లోక్‌సభలో అత్యంత పిన్న వయస్కురాలు అయిన ఎంపీ చంద్రాని ముర్ము. ఒడిశాలోని కియోంజార్ స్థానం నుంచి గెలిచారు. 2011 జనాభా లెక్కల ప్రకారం.. భారతీయ జనాభాలో 11 శాతం మంది 25?30 ఏళ్ల మధ్యవారే. 2019 లోక్‌సభలో ఈ వయసు వారు కేవలం 1.5 శాతం మంది కూడా లేదు. ఇక 2011 జనాభా లెక్కల ప్రకారం.. 25 శాతం కంటే ఎక్కువ మంది 25?40 మధ్య వయసు వారే ఉన్నారు. అయితే ఈ వయసు వారు 17వ లోక్‌సభలో కేవలం 12 శాతం మాత్రమే ఉన్నారు. ఇక ప్రస్తుతం 18వ లోక్‌సభకు ఎన్నికలు జరుగుతున్నాయి. మరి ఈసారైనా యువతకు అంటే 25?40 ఏళ్ల మధ్య వయసు ఉన్న వారికి ఎక్కువ ప్రాధాన్యం దక్కుతుందో లేదో చూడాలి. మరో వైపు పంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత దేశం. ఇక్కడ ఎన్నికలు జరుగుతున్నాయంటే.. ప్రపంచమంతా మనవైపే చూస్తుంది. ప్రస్తుతం 18వ లోక్‌సభ కోసం సార్వత్రిక ఎన్నికల సమరం మొదలైంది. ఏడు విడతల్లో ఎన్నికలు నిర్వహిస్తోంది. ఈసీఈసారి ప్రజాస్వామ్య పండుగలో భాగస్వాములయ్యేందుకు ప్రవాస భారతీయులు ఉత్సాహం చూపుతున్నారు. ముఖ్యంగా కేరళ నుంచి విదేశాలకు వెళ్లినవారిలో.. వేల మంది స్వదేశీ బాట పట్టారు. ఇందుకోసం ప్రత్యేక విమానాలను ఆశ్రయిస్తున్నారుఇక కేరళ రాష్ట్రంలో ఎన్నారై ఓటర్లుగా 89,839 మంది నమోదు చేసుకున్నారు. కోజికోడ్‌లో(సుమారు 36 వేలు), మళప్పురంలో(15 వేలు), కన్నూర్‌లో (13 వేలు)తోపాటు పళక్కడ్, వయనాడ్, వడకర ప్రాంతాల్లో అత్యధికంగా ఉన్నారు. వీరిని పోలింగ్‌లో భాగస్వామ్యం చేసేందుకు రాజకీయ పార్టీలు విదేశాల్లోనూ ప్రచారం చేశాయి. స్వదేశానికి వచ్చి ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశాయి. ఇక మాతృ దేశ భవిష్యత్‌ను నిర్దేవించే ఎన్నికలు కావడంతో ఈ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించేందుకు కేరళ వాసులు స్వరాష్ట్రానికి వస్తున్నారు. కేరళలో అక్షరాస్యత శాతం కూడా ఎక్కువ. అందుకే ప్రజాస్వామ్యంపై గౌరవం కూడా ఎక్కువే. అందుకే ప్రనజాస్వామ్య పరిరక్షణకు మేమే సైతం అంటూ ఖర్చుకు వెనుకాడకుండా స్వదేశానికి తరలి వస్తున్నట్లు రాజకీయ నిపుణులు పేర్కొంటున్నారుఎందుకంటే.. అన్ని పార్టీల్లో సీనియారిటీకి ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో యువ నేతలకు టిక్కెట్లు రావడం లేదు. ఫలితంగా ప్రజలు కూడా పార్టీల ప్రాతిపధికన నేతలను ఎన్నుకుంటున్నారు. మరి ఈసారైనా యువత ప్రాతినిధ్యం పెరగాలని కోరుకుందాం.




# రామన్నపేట డాన్ బాస్కో స్కూల్ కరస్పాండెంట్ చిట్టీ బాబు కి ఘనంగా సన్మానం

**– అత్యధిక జీపీఏ సాధించిన విద్యార్థులకి అభినందనలు**
**– తెలిపిన ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్**
**– పూల బోకే అందజేసి శుభాకాంక్షలు తెలిపిన ఆర్టీఐ సేవా భూషన్ అవార్డు గ్రహీత బత్తుల గణేష్**



భువనగిరి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30(తీన్మార్ న్యూస్): మంగళవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అత్యదిక జీపిఏ సాధించిన విద్యార్థులకి అభినందనలు తెలుపుతూ రామన్నపేట మండల కేంద్రంలోనీ డాన్ బాస్కో స్కూల్ కరస్పాండెంట్ చిట్టీ బాబు కు ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్ ఘనంగా సన్మానించారు. అనంతరం స్కూల్ కరస్పాండెంట్ చిట్టీ బాబు ఆర్టీఐ సేవా భూషణ్ అవార్డు గ్రహీత బత్తుల గణేష్ బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియుజేశారు. స్కూల్ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా వారందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ వారికి బోధించిన అధ్యాపకులకు శుభాకాంక్షలు తెలిపారు. అత్యదిక జీపిఏ సాధించిన వారు శాగుఫ్తా 9.8 (రామన్నపేట), కే.మనాజ్ఞా 9.7 (రామన్నపేట), పి.వరలక్ష్మి 9.7 (రామన్నపేట), అర్.లక్ష్మి ప్రసన్న 9.5 (ఇస్కిల్ల), జి.సిందూరి 9.3(రామన్నపేట), సీహెచ్. అనూష 9.2(నిధాన్ పల్లి), వీరందరూ అత్యదిక మార్కులు సాధించి టాపర్ లుగా నిలిచారు. వీరందరినీ స్కూల్ కరస్పాండెంట్ చిట్టీ బాబు స్కూల్ అవరణంలో పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేరేడి సురేష్, మెట్టు సైదులు, ముత్యాల రమేష్, కూనూరు రాజు, గోగు సతీష్, బద్దుల మహేష్, కూనూరు భక్కులు, బైకాని నరేష్ యాదవ్, ఎస్కే. మోహిన్, స్కూల్ ప్రిన్సిపాల్ పి.ఎన్. జనార్దన్ రావు, హెచ్ ఎం. హరి శంకర్, అధ్యాపకులు సంతోష, హస్మత్, అనిల్ కుమార్, జోజప్పా, నవీన్, మౌనిక, ఉమారాజ్, వెంకట్ కాంబ్లే, ఉపేందర్, అశ్విని, రేష్మా, ఖాతోన్, జువేజీయా, ఏ. భవాణి, షాహిన్, శ్రీకాంత్, సునీత, మహాలక్ష్మి, శోభారాణి, జి.భవాణి, హేనా, కల్యాణి, ఖదీర్, విజయ లక్ష్మి, నర్సయ్య, లింగస్వామి, నజీర్, శ్రీరాం, నరేష్, లక్ష్మి, అండాలు, మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.







## ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిస్టుల పాత్ర కీలకం

**– నాజా జాతీయ అధ్యక్షులు బుధ్ధారం మురాహరి**

పెబ్బేరు, ఏప్రిల్ 30(తీన్మార్ న్యూస్): ప్రజాస్వామ్య వ్యవస్థ సమర్థవంతంగా, సవ్యంగా కొనసాగాలంటే జర్నలిస్టుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని (నాజా)నాన్ అక్రిడిటేషన్ జర్నలిస్ట్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు బుధ్ధారం మురాహరి అన్నారు. మంగళవారం పెబ్బేరు మండలంలో ఇటీవలే నూతనంగా ఏర్పడిన ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడు జి.బాలవర్ధన్, ప్రధాన కార్యదర్శి పరుశరాముడు, ఉపాధ్యక్షులు గోపాలకృష్ణ, సీనియర్ జర్నలిస్టులు బి.రమేష్, శ్రీనివాసులు మరియు సభ్యులను ప్రెస్ క్లబ్ కార్యాలయంలో వారిని సన్మానించారు. అద్యక్షుడు బాలవర్ధన్ ప్రెస్ క్లబ్ తరఫున డాక్టర్ బుద్ధారం మురాహరికి మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 40, 50 ఏళ్ల జర్నలిజంతో పోల్చుకుంటే నేడు ఎన్నో మార్పులు వచ్చాయన్నారు. రానురాను ఇంటర్నెట్ సౌకర్యంతో పాటు సోషల్ మీడియా వ్యవస్థ పెరిగిందని చెప్పారు. భవిష్యత్తులో జర్నలిస్టుల పాత్ర ఎలా ఉండాలి.. వార్తలు రాసే సందర్భంలో అంశాన్ని ఎలా తీసుకోవాలి. నిజాయితీగా విషయాన్ని ఉన్నది ఉన్నట్టుగా ఎలా రాయాలి



అనే అంశాలపై అవగాహన కల్పించారు. తదనంతరం జర్నలిస్ట్ నాజా జిల్లా అధ్యక్షులు మందడి చిరంజీవి గృహప్రవేశానికి హాజరయ్యారు. కార్యక్రమంలో జర్నలిస్టులు విజయ్ కుమార్, అతిక్ పాష, శివ, గాడిమూడి మన్యం, తరుణ్, ఉమా శంకర్, బోరింగ్ శ్రీనివాసులు, మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బూతు అధ్యక్షుల సమావేశం ఏర్పాటు

**– హాజరైన జిల్లా బిజెపి అధ్యక్షుడు డి.నారాయణ, బచ్చు రాము**

పెబ్బేరు, ఏప్రిల్ 30(తీన్మార్ న్యూస్): వనపర్తి బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము ఆధ్వర్యంలో వనపర్తి లో లక్ష్మీ కృష్ణ గార్డెన్లో బూత్ అధ్యక్షుల సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ జెడ్పిటిసి కంటే హరిప్రసాద్ పాల్గొన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి భరత్ ప్రసాద్ ను గెలిపించాలని కోరారు. బిజెపి నాయకులకు ప్రతి బూతులో ఇంటింటికి నరేంద్ర మోడీ యొక్క పథకాలను దేశ భవిష్యత్తు కొరకు ఎన్నో స్కీమ్స్ తీసుకొచ్చినారు. వారికి ప్రజలను భూత అధ్యక్షులు వెళ్లి ఇంటింటికి ప్రచారం చేయాల్సిందిగా నరేంద్ర మోడీ దేశంలో మొదటి స్థానాన్ని ప్రపంచంలో నిలబెట్టాలని తీసుకురావాలని కోరుతున్నారు. భారతదేశంలో 70 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం వారు ఎంతవరకు అభివృద్ధి చెందిందో తెలపాలని కోరుతున్నారు. కాంగ్రెస్ వారు ప్రభుత్వంలో దేశంలో కాంగ్రెస్ అంటే స్కాములు కాంగ్రెస అంటారు. అందుకే ప్రజలు అన్ని రాష్ట్రాల్లో బిజెపి ఓటు వేసి జయకేతనం చేస్తున్నారు భారతదేశంలో 19 రాష్ట్రాలలో బిజెపి వస్తుందని కండే ప్రసాద్ వనపర్తి ప్రభారక్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు 5 నెలలు అవుతుంది వారు ఇచ్చిన ఆరు గ్యారంటీలలో



ఒక్కటి కూడా నెరవేర్చకుండా ఉంది కేవలం ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచితంగా అని చెప్పి మహిళలు నరకం చూస్తున్నారు. బస్సులో సీఎం మీరు వెళ్లి గ్రామీణ స్థాయిల నుండి బస్సులో ఎక్కి హైదరాబాద్ ప్రయాణం చేయండి అని కండె ప్రసాద్ తెలిపారు. అప్పుడు మహిళల యొక్క ఆవేదన తెలుస్తుంది సీఎం రేవంత్ రెడ్డి మీరు పల్లె బస్సు ఎక్కి హైదరాబాద్ రండి మహిళల ఆవేదన ప్రజల ఆవేదన తెలుస్తుంది ఏసీ కార్లోకి తిరిగే మీకు తెలవదు భారతదేశంలోనే నరేంద్ర మోడీ ప్రజలకు చేస్తున్న సేవలను ప్రజలకు తెలిపి నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్ ను గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు డి నారాయణ, జెడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, పార్లమెంట్ కోకన్వీనర్ దాసరాజు ప్రవీణ్, మాజీ కౌన్సిలర్ ఏ సీతారాములు, అలివేలమ్మ, సుమిత్రమ్మ, చిత్త ప్రభాకర్, రాయన్న, బాలనగర్, సూరి, కవిత, కొండన్న, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## తొట్టేల ఫంక్షన్ లో కూనూరు సాయి కుమార్ గౌడ్



**– తల్లిదండ్రులకి శుభాకాంక్షలు తెలుపుతూ, చిన్నారికి ఆశీర్వాదం**

రామన్నపేట, ఏప్రిల్ 30(తీన్మార్ న్యూస్): మండలంలోని భోగారం గ్రామానికి చెందిన గోగు లింగయ్య కుమారుడు గోగు మల్లేష్ – శిరీష దంపతుల కుమారుడి తొట్టెల కార్యక్రమానికి కూనూరు సాయికుమార్ గౌడ్ హాజరయ్యారు. కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కూనూరు రాజు, కడారి దేవుడు, పాపయ్య, బద్దుల మహేష్, నేరటి సురేష్, గోగు సురేష్, మెట్టు సైదులు, గోగు పెద్ద వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## సాయిధ పోరాట ఉద్యమంలో బొమ్మగాని వెంకటయ్య కీలకపాత్ర




నేరేడుచర్ల, ఏప్రిల్ 30(తీన్మార్ న్యూస్): దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలల్లో లింకించబడిన తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమం లో బడుగు బలహీన వర్గాల పైడిత వర్గాల ప్రజలకు భూమిని కోసం, వారి హక్కుల కొరకు బొమ్మగాని వెంకటయ్య కీలక పాత్ర, వారి ప్రధమ వర్ధంతి సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆయన చేసిన సేవలకు కొనియాడారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, గన్నా చంద్రశేఖర్, బెజవాడ వెంకటేశ్వర్లు, మరియు ప్రముఖులు సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ మాజీ జుట్టుకొండ సత్యనారాయణ, మాజీ జడ్జి కాంతయ్య, కేవీల్, తదితరులు పాల్గొన్నారు.

# కబ్జా కోరల్లో పొనుగోడు గ్రామ ఊర చెరువు

**- అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి**

**- టిఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు జోగు అరవింద్ రెడ్డి**





గరిడేపల్లి, ఏప్రిల్ 30(తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా, గరిడేపల్లి మండలం, పొనుగోడు గ్రామ ఊర చెరువు కబ్జా కోరలు కాపాడాలని టిఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు జోగు అరవింద్ రెడ్డి మాట్లాడుతూ కాకతీయ కాలం నుంచి పొనుగోడు చెరువు ప్రాముఖ్యత గల చెరువు విస్తీర్ణం చాలా పెద్దది దాన్ని అక్రమంగా 50 నుంచి 70 ఎకరాలు భూమిని అక్రమాలకు పాల్పడ్డారు తక్షణమే చెరువు చుట్టూ ఫినిషింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. గత వారం రోజులుగా కబ్జా కు గురి అవుతుంది. అధికారులకు ఎన్ని సార్లు విన్నవించుకున్న స్పందన రాకపోవటం తో కబ్జా దారులు మరింత రెచ్చిపోయి చెరువు సిఖం ను మట్టి తో పూడ్చి వేస్తున్నారు. రాత్రి వేళల్లో అక్రమంగా మట్టిని జేసీబీ, ట్రాక్టర్ లతో తోడేస్తున్నారు. దీని వల్లన చెరువు కుంటగా మారే ప్రమాదం ఉంది. దీని వల్ల భావితరాలకు ముందు రోజుల్లో బావుల్లో బోర్లల్లో నీరు దొరకని పరిస్థితి వస్తుంది. దీనిపై జిల్లా కలెక్టర్ మరియు అధికారులు స్పందించి చెరువు చుట్టు పక్కల హద్దు రాళ్లు పాతించి ఊర చెరువును కాపాడవలసిందిగా గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ ఊర చెరువును అక్రమించిన వారిపై చట్ట రీత్య చర్యలు తీసుకోవాలని అలాగే గరిడేపల్లి మండలం లో ఉన్న అన్ని చెరువు లను కాపాడవలసిందిగా భావితరాల భవిష్యత్తు చెరువులు గ్రామానికి అభివృద్ధికి అన్ని రకాల వృత్తులకు వ్యవసాయ పశుపక్షాలు జంతువులు జీవరాసులు మనుషులకు నీరు చాలా అవసరం జీవనాధారం చెరువును కాపాడుదాం గ్రామాన్ని రక్షిద్దాం.



# బాధిత కుటుంబానికి రూ.10000/- వేల ఆర్థిక సహాయం అంధజేత

**- గొప్ప మనసు చాటుకున్న పగడాల కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు**



యాచారం, ఏప్రిల్ 30(తీన్మార్ న్యూస్): బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి పగడాల కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు గొప్ప మనసును చాటుకున్నారు. యాచారం మండలం, మాల్ గ్రామానికి చెందిన దేరంగుల బస్మయ్య కొంతకాలంగా అనారోగ్యానికి గురై ఇటీవల మరణించారు. మిత్రుల ద్వారా ఆ విషయాన్ని తెలుసుకున్న పగడాల కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు మంగళవారం రోజు మాల్ గ్రామానికి చేరుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి రూ. 10000/- వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబానికి అందజేశారు. అన్ని విధాలుగా తమ కుటుంబాన్ని ఆదుకుంటామని వారికి హామీ ఇచ్చారు. దీంతో బస్మయ్య కుటుంబ సభ్యులు పగడాల ముత్తుకి ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలందరికీ తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఈ సందర్భంగా ముత్తు పునరుద్ఘాటించారు. ఈ యొక్క కార్యక్రమం లో ఫౌండేషన్ సభ్యులు మొగిలి కిషన్, హర్షవర్ధన్ రెడ్డి, పల్లపు విజయ్, దేరంగుల రాజేష్, హనుమంతుల సాయి, తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి గడ్డ పై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

**- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి**



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 30(తీన్మార్ న్యూస్): భువనగిరి గడ్డ పై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం అని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజున మంచాల మండలం జాపాల గ్రామం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సొప్పరి దశరథ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి,జిల్లా మహిళా అధ్యక్షురాలు గుండమోని జయమ్మ తో కలిసి మాట్లాడుతూ భువనగిరి గడ్డ పై కాంగ్రెస్ జెండా ఎగురడం కాయమన్నారు. ఆగస్టు15 లోపల 2లక్షల రైతు రుణమాఫీ చేస్తామన్నారు. గ్రామ గ్రామాలలో ప్రజలు కాంగ్రెస్ కు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీనీ నిలబెట్టుకుంటామన్నారు. భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి నీ గెలిపిస్తే మరింత మన ప్రాంతం అభివృద్ధి లో దూసుకు పోతుందన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆవులమల్లేష్, చేతాల సంజీవ, నోముల కృష్ణ, బొల్ల జగన్, ఒరిగంటి లింగం గౌడ్, ఎంపీటీసిలు కావలి శ్రీనివాస్, ఏద్మ నరేందర్ రెడ్డి, రాందాస్, సీనియర్ నాయకులు ప్రేమాకర్ రెడ్డి, కావలి బుగ్గరాములు, కొర్ర మోతిరామ్ నాయక్, మిద్దె శ్రీనివాసగౌడ్, గుండెమోని మల్లేష్ ముదిరాజ్, చీమల జంగయ్య యాదవ్, శ్రీధర్ నాయక్, జైపాల్ రెడ్డి, నర్సింగ్ వెంకట్ రమణ, బాలునాయక్, హరినాయక్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శిల్పారెడ్డి, కల్పన, లావణ్య, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.



# పదో తరగతిలో తక్కువ గ్రేడ్ తో పాస్ అయ్యారని వాళ్ళ జీవితాన్ని మీరు ఇక్కడే నిర్ణయించకండి

**- మండల అధ్యక్షుడు కుప్పిరెడ్డి సాయికుమార్ రెడ్డి**



వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 30(తీన్మార్ న్యూస్): పదో తరగతి పరీక్షలు రాసి పాసైన విద్యార్థులందరికీ అభినందనలు తెలియచేసిన కుప్పిరెడ్డి సాయి కుమార్ రెడ్డి ఈ క్రమంలో లో ఆయన మాట్లాడుతూ విద్యార్థి, విద్యార్థినిలు అన్ని రకాల పరీక్షలు పాసై ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన కోరారు. అలాగే తల్లిదండ్రులకు విజ్ఞప్తి మార్కులు ర్యాంకులు మాత్రమే జీవితం కాదు పలానా వాళ్లకు అన్ని మార్కులు వచ్చాయి, నీతోటి వాళ్లకు అంత ర్యాంకు వచ్చిందని అంత పెట్టి చదివిస్తే నీకు ఎన్ని మార్కులు వచ్చాయి.

అంటూ పిల్లలతో అనొద్దు. ఏమో ఎవరిలో ఏ టాలెంట్ ఉందో ఇప్పుడు తక్కువ మార్కులు వచ్చిన వాళ్లే రేపు ఎంతో గొప్ప వాళ్ళు కావచ్చు ఈ సమయంలో పిల్లలకు స్నేహితులాగా మార్గ నిర్దేశకులుగా ఉండాల్సింది మీరే పసి హృదయాల్లో ధైర్యం నింపాల్సిన బాధ్యత మీదే. ఇది తొలిమెట్టు మాత్రమే తొలి మెట్లు ఎవరిని డిసప్పాయింట్ చేయకండి విద్యార్థులతో స్నేహంగా ఉండి వాళ్ళ ఫ్యూచర్ కోసం ఏ కోర్సు తీసుకుంటారో ఆ కోర్సులో జాయిన్ చేసి వాళ్లకు నచ్చిన మార్గంలో వెళ్లే నీకే ప్రయత్నించండి అని మండల అధ్యక్షుడు కుప్పిరెడ్డి సాయికుమార్ రెడ్డి ప్రెస్ మీట్ ఆధ్వర్యంలో తెలియజేశారు. ఈ యొక్క ప్రెస్ మీట్ లో ఆయనతోపాటు మండల కమిటీ సభ్యులు శ్రీశైలం యాదవ్, ప్రశాంత్, దిలీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.


# సర్వే ఫలితల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ముందంజ

**- గెలుపే లక్ష్యంగా ప్రచారంలో దూసుకుపోతున్న ఆర్ఎస్పి**

**- రెండవస్థానం లో స్థానం లోకి జారుకున్న కాంగ్రెస్**

**- మూడవ స్థానానికి పరిమితం కానున్న బిజెపి**





అచ్చంపేట ప్రతినిధి, ఏప్రిల్ 30(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో అత్యున్నతమైనటువంటి పదవిని ప్రజాసేవ కోసం త్యాగం చేసిన దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల రాజ్యాధికారం కోసం పనిచేసినటు వంటి ఒక ఉన్నతమైన విద్యావంతుడు రిటైర్డ్ ఐపీఎస్ అధికారి నాగర్ కర్నూల్ ఎస్సీ రిజర్వ్ నియోజకవర్గం పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కె విజయ అవకాశాలు మెండుగా ఉన్నాయని నియోజకవర్గంలో చర్చ జోరుగా సాగుతోంది. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గత 10 సంవత్సరలుగా కెసిఆర్ ప్రభుత్వంలో గురుకులం కార్యదర్శిగా పనిచేసి ఎంతోమంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల ఉన్నత అభ్యాసం కొరకు విశేషంగా కృషి చేసిన వ్యక్తిగా ప్రజల్లో మంచి పేరు ప్రతిష్టలు ఉన్నాయి. ప్రపంచ ప్రఖ్యాత హార్వాడ్ యూనివర్సిటీ అమెరికాలో మాస్టర్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ చదివి మొట్టమొదటి తెలంగాణ ఐపీఎస్ అధికారిగా ప్రవీణ్ కుమార్ చరిత్ర కెక్కారు. 26 సంవత్సరాలు ఐపీఎస్ అధికారిగా ప్రభుత్వ సర్వీసులో ప్రజలకు ప్రభుత్వానికి సేవలందించారు. హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ మరియు జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ గా సేవలందించి న అతను అంతకుముందు కరీంనగర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అనంతపూర్ జిల్లాలో ఎస్పీగా పని చేశారు. తాను కన్న బిడ్డలకు రిజర్వేషన్లు వద్దని వదులుకున్న నిస్వార్థపరుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అడిషనల్ డీజీపీ స్థాయిలో ఉండి సాధారణ జీవితం గడుపుతూ ఇల్లు కట్టుకోలేని పరిస్థితి ఇప్పటికీ తల్లిదండ్రులు నిర్మించిన పాత ఇంట్లో నివసిస్తున్న నాయకుడు. ప్రతి ఏడాది 400 మంది దళితవిద్యార్థులను డాక్టర్లు గా తయారు చేశారు. నిరుపేద గిరిజన బాలిక మరియు నిరుపేద దళిత బాలుడు ప్రపంచంలోనే ఎత్తైన ఎవరెస్టు శిఖరం అహరో దించే విధంగా ప్రోత్సహిస్తూ అంతర్జాతీయ స్థాయి రికార్డును ఆయన నమోదు చేయించారు. ఏ హోదాలో పని చేసిన ప్రభుత్వ వ్యవస్థలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగిన అధికారి గా ఏడేళ్ల సర్వీస్ ఉండగానే ప్రజాసేవ కోసం నెలకు రెండు లక్షలు వచ్చే వేతనాన్ని వదులుకొని ఉద్యోగానికి రాజీనామా చేసి ఒక జాతీయస్థాయి పార్టీ అయినా బహుజన్ సమాజ్ పార్టీ బిఎస్పీకి తెలంగాణ పార్టీ అధ్యక్షుడిగా పని చేయడంలో రాజకీయమైన సంపూర్ణ అవగాహన కలిగి ఉన్న నాయకుడు తెలంగాణ రాష్ట్రంలో పర్యటించి భౌగోళిక ఆర్థిక సామాజిక విషయాలపై సంపూర్ణ అవగాహన కలిగిన నాయకుడు ప్రవీణ్ కుమార్ నిరుద్యోగుల సమస్యలపై పరిష్కారం కోసం అమర నిరాహార దీక్ష చేసిన బాధ్యతగల నాయకుడు ప్రస్తుతం నాగర్ కర్నూల్ జిల్లా యువతకు ప్రజానీకానికి అవసరం ఉన్న వాటిని సాధించే దమ్మున్న నాయకుడు నాగర్కర్నూల్ ఎంపీగా గెలిపిస్తే నాగర్కర్నూల్ ప్రాంతానికి ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చే విధంగా సేవ చేస్తా అని ఆయన అన్నారు. నాగర్కర్నూల్ ప్రాంతాన్ని ప్రపంచ పటంలో నిలుపుతానని ఆయన నియోజకవర్గంలోని గద్వాల, వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాలో ఆయన తన ఎన్నికల ప్రచారాన్ని ఉధృతంగా నిర్వహిస్తూ ఉన్నారు.

# శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి

**- అధికారులకు, సిబ్బందికి ఎలాంటి సమస్యలు తలెత్తినా ఎల్లప్పుడూ అండగా ఉంటాం**

**- జిల్లా రక్షిత కే మూర్తి, ఐపిఎస్**



వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 30(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా పానగల్ పోలీస్ స్టేషన్ లో పనిచేసిన పోలీస్ కానిస్టేబుల్ దొడ్ల పద్మనాభ రెడ్డి, పిసి 1295, 1989 బ్యాచ్ లో కానిస్టేబుల్ గా ఎంపికై 35 సంవత్సరాల 3 నెలల 27 రోజులు సర్వీసు పోలీసు శాఖ లో అమూల్యమైన సేవలు అందించి మంగళవారం పదవి విరమణ సందర్భంగా ఎస్పీ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు ఏర్పాటు చేసి జిల్లా రక్షిత కె మూర్తి, ఐపిఎస్ పూలమాలలు వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదవీ విరమణ ప్రతి ఒక ఉద్యోగికి తప్పదని, ఉద్యోగంలో ఉన్నపుడు చేసిన సేవలే ఉద్యోగణాంతరం కూడా వ్యక్తి గుర్తుండేలా మంచి పేరు ప్రఖ్యాతలు తెస్తాయని, పదవి విరమణ పొందుతున్న పద్మనాభ రెడ్డి సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి 37 సంవత్సరాల పై చిలుకు సర్వీస్ పూర్తి చేసుకుని చేసిన సేవను మరువమని, పోలీస్ శాఖలో ఎంతో పని ఒత్తిడితో విధులు నిర్వర్తించి, ప్రజా రక్షణ కోసం వీరు పోలీస్ శాఖకు చేసిన సేవలు ఎంతో అభినందనీయమని ఎస్పీ అన్నారు. విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా, పిల్లలకు దూరంగా ఉండి డ్యూటీ చేసినారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని సూచించారు. తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. పదవీ విరమణ పొందిన కానిస్టేబుల్ కు ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని రకాల ఆర్థిక ప్రయోజనాలను త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని సెక్షన్ సూపర్డెంట్ ను ఆదేశించారు. మీకు ఎలాంటి సమస్యలు తలెత్తినా పోలీసు శాఖ తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రామదాసు తేజ, అడిషనల్ ఎస్పీ వీరారెడ్డి, వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, రిజర్వు ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్, అప్పలనాయుడు, పానగల్ ఎస్ఐ వేణు, సూపరింటెండెంట్ లు ఇంతియాజ్, అశోక్ శెట్టి, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి దినదిన ప్రభంజనం

**- మార్నింగ్ వాక్ లో ఇంటింటి ప్రచారానికి భారీ స్పందన**

**- మా ఇంటి పెద్ద కొడుకువు అంటూ తిలకం దిద్ది ఆశీర్వదిస్తున్న మహిళలు**



వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 30(తీన్మార్ న్యూస్): నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చేపట్టిన మార్నింగ్ వాక్ లో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచార కార్యక్రమానికి భారీ స్పందన లభిస్తుంది. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థిస్తూ ఇంటింటికి తిరుగుతున్న ఆయనకు పట్టణవాసులు మహిళలు ఘనంగా స్వాగతం పలుకుతున్నారు. మేఘా రెడ్డి అంటేనే మా ఇంటి పెద్ద కొడుకు లాంటివాడని వారు హక్కును చేర్చుకుంటున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీల పాంప్లెంట్లను తానే స్వయంగా ఇంటింటికి పంచి పెడుతూ కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీ అభ్యర్థుల బరిలో నిలబడి డాక్టర్ మల్లు రవి కి మీ అత్యంత విలువైన ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన అభ్యర్థిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రచారం చేపట్టారు.

# ఆర్టీఐ రక్షక్ ద్వితీయ వార్షికోత్సవ శుభాకాంక్షలు

**- తెలియచేసిన రాష్ట్ర అధ్యక్షులు అవనగటి సతీష్**



చౌటుప్పల్, ఏప్రిల్ 30(తీన్మార్ న్యూస్): మండల కేంద్రంలోని ఆర్టీఐ రక్షక్ రాష్ట్ర కార్యాలయంలో ఆర్టీఐ రక్షక్ సంస్థ యొక్క ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఆర్టీఐ రక్షక్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్టీఐ సతీష్ గారితో కేక్ కట్ చేయించి సంస్థ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆర్టీఐ సతీష్ మాట్లాడుతూ సంస్థ ఏర్పాటై రెండు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఆర్టీఐ రక్షక్ సభ్యులకు మరియు సమాజంలో సామాజిక బాధ్యతగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తో పోరాడుతున్న ఆర్టీఐ కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆర్టీఐ రక్షక్ సంస్థ తరపున ప్రతి జిల్లాలో సమాచార హక్కు చట్టం పై అవగాహన కార్యక్రమాలు చేపట్టి ప్రజలను చైతన్య పరుస్తామని వారు అన్నారు. సమాచార హక్కు చట్టం పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వీడి సమాచార కమిషనర్ లను నియమించి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అనంతరం చౌటుప్పల్ మండలం జాయింట్ సెక్రటరీగా ఊదరి శ్రీకాంత్ ని నియమించారు. ఈ కార్యక్రమంలో రోశనగరి యాదయ్య, లందగిరి సాయి, బుగ్గ రాములు, ఐతరాజు అశోక్, కత్తుల రవి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన భీమగోని సంతోష్ గౌడ్



ఆలేరు, ఏప్రిల్ 30(తీన్మార్ న్యూస్): ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య సమక్షంలో మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన భీమగోని సంతోష్ గౌడ్ తో పాటు కొంతమంది యువకులు కాంగ్రెస్ లో చేరగా ప్రభుత్వ విప్ ఐలయ్య వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో భీమగోని నరేష్ గౌడ్, రాము, సారయ్య, అంకం మోహన్, సంపత్, కృష్ణమూర్తి ఉన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట, ఆలేరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కానుగు బాలరాజు గౌడ్, కొండరాజు వెంకటేశ్వరరాజు, ఎంపీపీలు గంధ మల్ల అశోక్, చీర శ్రీశైలం, నాయకులు గాదె సోమిరెడ్డి, చాడ రాజు, డాక్టర్ రమేష్, తుంగ కుమార్, గౌండ్ల మఠం రాజశేఖర్, ఎండి ఇమ్రాన్ ఖాన్, గంధమల్ల కరుణాకర్, తదితరులు ఉన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో వికసించిన విద్యా కుసుమం గాయత్రి



యాచారం, ఏప్రిల్ 30(తీన్మార్ న్యూస్): పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సైతం తమ సత్తాను చాటారు. యాచారం మండలం, మాల్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని చిన్నోల గాయత్రి మంగళవారం రోజు తెలంగాణ ప్రభుత్వం వెలువరించిన పధవ తరగతి ఫలితాల్లో 10 కి గాను 9.8 జిపిఎ సాధించింది. ఈ సందర్భంగా గాయత్రి మాట్లాడుతూ తల్లిదండ్రుల సహకారంతో, అధ్యాపకుల బోధనతో లక్ష్యాన్ని నిర్దేశించుకొని కష్టపడి చదివి ఈ ఘనత సాధించానని తెలిపింది. గాయత్రి కి గ్రామ పెద్దలు, బందుమిత్రులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఉరివేసుకొని యువకుని మృతి



రాజాపేట, ఏప్రిల్ 30(తీన్మార్ న్యూస్): ఇంట్లో ఆర్థిక పరిస్థితులు బాగా లేనందున జీవితం పై విరక్తి చెంది యువకుడు ఉరి వేసుకుని మృతి చెందిన సంఘటన మంగళవారం నిమిలా గ్రామంలో చోటుచేసు కుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని నమిల గ్రామానికి చెందిన గవ్వల భాను తండ్రి బాలయ్య వయసు 29 కులము కురుమ వృత్తి గత కొన్ని రోజుల నుండి ఇంట్లో ఆర్థిక పరిస్థితులు బాగా లేనందున హైదరాబాద్లో ప్రైవేట్ జాబ్ చేస్తూ అక్కడే ఉంటున్నాడు. ఆదివారం అతని బంధువుల ఇంట్లో పండుగ ఉందని దమ్మాయిగూడ కు వెళ్లి అక్కడి నుండి సోమవారం సాయంత్రం ఎవరికి చెప్పకుండా బయలుదేరినాడు. మరుసటి రోజు అనగా సోమవారం రాత్రి నమిల గ్రామానికి వచ్చి ఇంట్లో ఆర్థిక పరిస్థితులు బాగా లేనందున తీవ్ర మనస్థాపానికి గురై నమిల గ్రామంలోని తన వ్యవసాయ భూమిలో ఉన్న చెట్టుకు ఉరివేసుకొని చనిపోయాడు. మంగళవారం ఉదయం ఈ విషయాన్ని గమనించిన గ్రామస్తులు స్థానిక పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేసి డెడ్ బాడీని పోస్టుమార్టం నిమిత్తం ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇట్టి విషయంపై దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ సుధాకర్ రెడ్డి తెలిపారు.

# పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం







పెబ్బేరు, ఏప్రిల్ 30(తీన్మార్ న్యూస్): మంగళవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో పెబ్బేరు మండలంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రిన్సిపల్ రైస్ ఫాతిమా తెలిపారు. విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నతమైన చదువులు చదువుకొని ఉన్నతమైన ఉద్యోగాలలో స్థిరపడాలని ఆదర్శ పాఠశాలలో 97% ఉత్తీర్ణత సాధించడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఆదర్శ పాఠశాల పేరును నిలబెట్టినందుకు విద్యార్థులను అభినందించారు. పరీక్షలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థుల్లో 12 మంది 9.0 పైగా జిపిఏ సాధించారని తెలిపారు. ఉత్తీర్ణులైన విద్యార్థులందరినీ ప్రిన్సిపాల్, పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు. పాఠశాలకు చెందిన1%ర్% వైశాలి 9.7, 2%అ౧% వైనమోని పవన లాక్షిని 9.5 3%తీ౧% హుమేర తస్లిం 9.5 ఈ విద్యార్థినిలు మొదటి రెండవ ర్యాంకుల్లో ఉత్తీర్ణులయ్యారు.

# బీజేపీ విదేశీ బ్యాంకుల్లో నల్లధనాన్ని తీసి పంచుకున్నారా

- పేదోడికి 15 లక్షలు అకౌంట్లో జమ వాగ్దానం హామీ మరిచిన ప్రధాని మోదీ
- మత విద్వేశాలు రెచ్చగొడుతూ మూడోసారి అధికారంలోకి రావాలి ప్లానింగ్
- ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ చెమటలు పడుతున్న బిజెపికి
- దేవుని పేరుతో బిజెపి రాజకీ ఆటలు
- వెన్నుపోటు రాజకీయాలకు కేరాఫ్ గా బిజెపి
- ఎంపీగా వంశీచంద్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం
- బీజేపీ బీఆర్ఎస్ తెర వెనుక రాజకీయాలు
- 15 పార్లమెంటు స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం
- దేశం అభివృద్ధి చెందాలంటే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలి
- మదనాపురం మండల అధ్యక్షుడు గజ్జల నాగన్న
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టి.సి నాగన్న వద్దె కృష్ణ
- మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎండి అంజాద్ అలీ





దేవరకద్ర ప్రతినిధి, ఏప్రిల్ 30(తీన్మార్ న్యూస్): విదేశీ బ్యాంకులో దాచుకున్న నల్లధనాన్ని వెలికి తీసి ప్రతి కుటుంబానికి 15 లక్షలు నగదు జమ చేస్తామన్న బిజెపి హామీలన్నింటిని మరిచి మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో మత విద్వేశాలు రెచ్చగొడుతూ మళ్లీ మూడోసారి అధికారంలోకి రావాలని ప్లానింగ్ తో ప్రయత్నాలు చేస్తున్నదని మదనాపురం మండల అధ్యక్షుడు గజ్జల నాగన్న ఆరోపించారు. వనపర్తి జిల్లా మదనాపురం మండలం కేంద్రంలో మరియు రామన్ పాడ్, దంతనూరు, గోవిందా హళి, దుప్పల్లి, శంకరంపేట, ఆజ్జకొల్లు, తీర్మాలయాపల్లి వివిధ గ్రామాలలో పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా దేవరకద్ర నియోజకవర్గం శాసన సభ్యులు జి.మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు, మదనాపురం కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎంపీగా చల్లా వంశీచంద్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రతి గడపగడపకు జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నోట్ల రద్దు తర్వాత 50 రోజుల్లోగా విదేశీ బ్యాంకుల్లో దాచుకున్న నల్లధనం మొత్తాన్ని వెనక్కి తెస్తానని ప్రధాని మోదీ హామీ ఇచ్చి మరిచారని కోరారు. దేవుని పేరు చెప్పి ఓట్లు అడుక్కునే బిజెపికి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని వెల్లడించారు. దేవుడు గుడిలో ఉండాలి, భక్తి గుండెల్లో ఉండాలని దేవుని అడ్డుపెట్టుకుని రాజకీయం చేయడం సిగ్గుచేటు అన్నారు. కేంద్రంలో 10 సంవత్సరాల అధికారంలో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు చేసింది శూన్యం అని ఆరోపించారు. దేశం, తెలంగాణ అభివృద్ధి చెందాలంటే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని, తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి 15 పార్లమెంటు స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ బీఆర్ఎస్ తెర వెనుక రాజకీయాలు చేస్తూ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని, ఈ రెండు పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ న్యూస్ ఎఫెక్ట్....

## - గుంత పూడ్చేసి మరమత్తులు










రాజాపేట, ఏప్రిల్ 30(తీన్మార్ న్యూస్): మండలంలోని కుర్రారం గ్రామంలో ప్రధాన రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న గుంత తీసి వదిలేశారు. ఇట్టి వార్తను తీన్మార్ న్యూస్ దినపత్రికలో సోమవారం ప్రచురించడంతో ఉన్నత అధికారులు స్పందించారు. స్పెషల్ ఆఫీసర్ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేష్ సిబ్బందితో కలిసి మంగళవారం ప్రధాన రోడ్డుపై తీసిన గుంతను మంగళవారం పూడ్చడం జరిగింది. తీన్మార్ న్యూస్ దినపత్రికలో వచ్చిగుంత తీసి వదిలేశారు. వార్త పై గ్రామస్తులు పత్రికా యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాలలో ప్రజా సమస్యలను తీన్మార్ న్యూస్ దినపత్రిక ద్వారా అధికారుల దృష్టికి తీసుకు వెళ్తూ సమస్యల పరిష్కారం కై కృషి చేస్తున్న తీన్మార్ న్యూస్ కు అభినందనలు తెలిపారు.

# బీఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం



పెబ్బేరు, ఏప్రిల్ 30(తీన్మార్ న్యూస్): నాగర్ కర్నూల్ ఎంపీ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపు కొరకు పెబ్బేరు మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మంగళవారం ఉదయం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటు వేసి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాలలో బిసి గురుకుల పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు



నేరేడుచర్ల, ఏప్రిల్ 30(తీన్మార్ న్యూస్): పదవ తరగతి ఫలితాల్లో బీసీ గురుకుల బాలుర పాఠశాలు విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ బి వెంకటప్పయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా పదవ తరగతి ఫలితాల్లో 100% ఫలితాలు సాధిస్తూ కార్పోరేట్ పాఠశాలల దీటుగా ఉన్నదని, సూర్యాపేట జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిందని, జిపిఎ 10/10 రమావత్ పవన్ కుమార్, జిపిఏ 9.8 నుండి 9.0 35మంది విద్యార్థులు, జిపిఏ 8.0 నుండి 8.9, వరకు 40 మంది విద్యార్థులు మార్కులు సాధించారు. పది ఫలితాలలో ఉత్తమ ఫలితాలు పొందిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, ప్రిన్సిపల్ అభినందనలు తెలిపారు.

# పదో తరగతిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సత్తా





జవహర్ నగర్, ఏప్రిల్ 30(తీన్మార్ న్యూస్): జవహర్ నగర్ కార్పొరేషన్లోని ప్రభుత్వ పాఠశాలలో చదివిన పదో తరగతి విద్యార్థులు సత్తా చాటారు. ఈ మేరకు మంగళవారం ఎస్ఎస్సీ బోర్డు వెలువరించిన పదో తరగతి ఫలితాల్లో జవహర్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు 65.4శాతం పసయ్యారు. ఇద్దరు విద్యార్థులు అనికగుప్తా(9.5/10), ప్రణీత్(9.5/10) సాధించారు. బాలాజీనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 61.6శాతం పసవ్వగా ఇద్దరు విద్యార్థులు ఉషాశ్రీ, ప్రణీత్ 9.2, సాయశ్రీ, అలేఖ్యలకు 9.0జీపీఏ వచ్చాయి. ఈ మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయల బృందం విద్యార్థులను అభినందించారు.

# బొందుగుల లో ఐదు ఇండ్లలో చోరీ





రాజపేట, ఏప్రిల్ 30((తీన్మార్ న్యూస్): మండలంలోని బొందుగుల గ్రామం లో సోమవారం రాత్రి ఐదు ఇండ్లలో దొంగతనం జరిగిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మర్ల మల్లేశం, శ్రీశైలం, సిద్ధులు, బాల్ నరసయ్య, శనిగరం యాదగిరి అయిదుగురు ఇండ్లలో 2 గ్రాముల బంగారం, 25 తులాల వెండి, నగదు దాదాపు 70 వేల రూపాయలు చోరీకి గురి అయినట్లు బాధితులు తెలిపారు. సంఘటన స్థలాన్ని ఏసీపి రమేష్ కుమార్ తో ఎస్సై సుధాకర్ రెడ్డి కలిసి పరిశీలించారు. కేసు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అన్ని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండగలరని రాజాపేట పోలీస్ వారి తరపున విజ్ఞప్తి చేశారు.


# పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్






ఆత్మకూర్, ఏప్రిల్ 30(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక శ్రీ సాయి తిరుమల ఫంక్షన్ హాల్ లో సామ్రాజ్యలక్ష్మి (హెల్త్ సూపర్వైజర్) పదవి విరమణ కార్యక్రమం సోమవారం రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు మున్సిపల్ చైర్పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామ్రాజ్యలక్ష్మి వారి సేవలను గుర్తిస్తూ ప్రసంగించారు. అనంతరం హెల్త్ సూపర్వైజర్ సామ్రాజ్యలక్ష్మిని శాలువాతో సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో వనపర్తి డిహెచ్ఎంవో శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతిలో అత్యధిక మార్కులు సంపాదించిన రంగపురం సంజయ్ రెడ్డి



## - ఫోన్ లో అభినందించిన ఎమ్మెల్యే తుడి మేఘరెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 30(తీన్మార్ న్యూస్): పెద్దమందడి మండలం, వెలటూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రంగపురం జగదీశ్వర్ రెడ్డి కుమారుడు రంగపురం సంజయ్ రెడ్డి హాల్ టికెట్ నెంబర్ 2425102420 కలదు. మహబూబ్ నగర్ దగ్గర క్రిస్టియన్ పల్లి లో పంచవతి స్కూల్ లో హాస్టల్లో ఉంటూ, 10వ తరగతి చదువుతున్నాడు రంగాపురం సంజయ్ రెడ్డి వెలటూరు గ్రామంలో అత్యధికంగా మార్కులు 10.0 వచ్చిన రంగపురం సంజయ్ రెడ్డిని పలువురు అభినందిస్తున్నారు.

# భగభగమంటున్న సూరీడు

హైదరాబాద్, ఏప్రిల్ 30: ఎండలు మండిపోతున్నాయి. రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. సాధారణంగా 40లీ ఉష్ణోగ్రత అంటేనే భరించలేనంత వేడి ఉంటుంది. కానీ, తెలంగాణ రాష్ట్రంలో 45 డిగ్రీలకు మించి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉష్ణోగ్రతలకు వడగాలులు కూడా తోడవుతున్నాయి.. దీంతో ప్రజలు బయటికి వెళ్లడానికే జంకుతున్నారు. ఇక ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు బయటికి వెళ్లకపోవడమే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం మూడు వరకు ప్రయాణాలు చేయకపోవడమే మంచిదని సూచిస్తున్నారు. కాటన్ దుస్తులు ధరించాలని, సాధ్యమైనంతవరకు ఎక్కువ నీరు తాగాలని, కొబ్బరి బోండాలు, నిమ్మరసం, పండ్ల రసాలు సేవించాలని చెబుతున్నారు. మధుమేహ రోగులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు ఎండల్లో బయటకు వెళ్లొద్దని సూచిస్తున్నారు.ఇక గడిచిన 24 గంటల్లో తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జమ్మికుంట, మంథని, వెలగటూరు, వీణవంక, అల్లిపూర్, ఉమ్మడి నల్లగొండ జిల్లా నిడమనూరు, మిర్యాలగూడ, మాతూర్ ప్రాంతాలలో 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. ఈ ప్రాంతాలు రెడ్ జోన్ పరిధిలోకి వెళ్లాయని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. మే నెలలో ఉష్ణోగ్రతలు మరింత తీవ్రంగా ఉంటాయని, ఉత్తర, భారతదేశంలో తీవ్రమైన వేడి గాలులు వీస్తాయని చెబుతున్నారు. తూర్పు, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వేడి వాతావరణం ఎక్కువగా ఉందని అధికారులు అంటున్నారు. కొత్తగూడెం, హనుమకొండ, గద్వాల, ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్, భూపాలపల్లి, ఆసిఫాబాద్, నల్లగొండ, నాగర్ కర్నూల్, ములుగు, మంచిర్యాల, నారాయణపేట వంటి ప్రాంతాలలో అధిక వేడి ఉంటుందని తెలుస్తోంది. రాష్ట్రంలో గడచిన కొద్ది రోజులుగా 40 డిగ్రీల సరాసరి ఉష్ణోగ్రత నమోదవుతోంది. దీంతో రోడ్లపై నిర్మానుష్య వాతావరణం కనిపిస్తోంది. చాలామంది ప్రయాణాలు వాయిదా వేసుకుంటున్నారు. ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థులు కూడా తమ ప్రచారాన్ని ఉదయం, సాయంత్రం పూట మాత్రమే చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఎండలు దంచి కొడుతున్నాయి. ఎండ వేడికి జనాలు ఒక్కరి బిక్కిరి అవుతున్నారు. ఏప్రిల్ నెల నుంచి కొన్ని జిల్లాల్లో 40 నుంచి 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. తీవ్రమైన ఎండలకు తోడు వడగాల్పులు వీస్తున్నాయి. రాబోయే రోజుల్లో ఎండలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరిస్తోంది.దేశంలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు తెలంగాణలో నమోదవుతున్నాయి. శుక్రవారం దాదాపు 8 జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో 45 డిగ్రీలు దాటింది. గత పదేళ్లలో ఏప్రిల్ నెల చివరి వారంలో ఒకేసారి ఇన్ని కేంద్రాల్లో ఈస్థాయి ఎండలు చూడటం ఇదే తొలిసారి. 45 డిగ్రీలు దాటిన కరీంనగర్, ములుగు, నల్గొండ, జగిత్యాల, యాదాద్రి, వరంగల్, వనపర్తి జిల్లాలకు రెడ్ వార్నింగ్ జారీ చేసింది వాతావరణశాఖ జమ్మికుంట-45.6, మంథని-45.2, నిడదమానురు-45.2, కోల్వాయి-45.1, మాడుగలపల్లి-45.1, మర్యాల-45.1, వీణవంక-45.1, వెల్గటూరు-45.1, భద్రాచలం-44, హైదరాబాద్-42 గా నమోదైంది..తెలంగాణలో మరో మూడు రోజులపాటు ఎండలు మండిపోనున్నాయి.

వృద్ధులు, పిల్లలు, వీధి వ్యాపారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణశాఖ అధికారులు సూచించారు. వీలయినంతవరకూ ఓర్ఎస్, చలువ చేసే ఇతర జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. ఏపీలోనూ భానుడి ప్రతాపం రోజురోజుకూ పెరుగుతోంది. ఎండలు మండిపోతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా వడగాలులు కొనసాగుతున్నాయి. అధిక ఉష్ణోగ్రతలు వడగాల్పులతో జనం అల్లాడిపోతున్నారు. ఇవాళ 58 మండలాల్లో తీవ్రవడగాల్పులు, 148 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది.ఇక నిన్న ఏపీలోని నంద్యాలజిల్లా చాగలమర్రిలో 45.9 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత నమోదైంది. తిరుపతిజిల్లా రేణిగుంటలో 45.7, కడపజిల్లా ఖాజీపేట, పార్వతీపురంమన్యం జిల్లా సాలూరులో 45.7, విజయనగరంజిల్లా గజపతినగరం, కర్నూలుజిల్లా కోడుమూరులో 44.8, అనంతపురంజిల్లా తాడిపత్రిలో 44.4, పల్నాడుజిల్లా మాచెర్లలో 44.2 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణశాఖ వెల్లడించింది.ప్రజలు వీలైనంతవరకు ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇంట్లోనే ఉండాలని విపత్తుల సంస్థ అధికారులు సూచించారు. వృద్దులు, గర్భిణీలు, బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# భారత రాజ్యాంగాన్ని ఓటర్లే కాపాడాలి !

**- జై కిసాన్ స్వాతంత్ర సమరయోధులు. ఎరుకల రాజన్న**

కమాన్ పూర్: భారత రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్క ఓటర్ పై ఉందని జై కిసాన్ స్వాతంత్ర సమరయోధులు పాలకుర్తి మండలం రానాపూర్ కి చెందిన ఎరుకల రాజయ్య పేర్కొన్నారు. బిజెపి పార్టీ పువ్వు గుర్తుకు ఓట్లు వేస్తే రాజ్యాంగమును బిజెపి వాళ్లు మారుస్తారు ! రాజ్యాంగం లేకపోతే ప్రజల బతుకులు ఆగమైపోతాయి ! బిజెపి పార్టీకి ఓట్లు వేయమని చెప్పే నాయకులందరూ భారత రాజ్యాంగం ద్రోహులే !

ఈ రాజ్యాంగ ద్రోహులను ప్రజలు తిప్పికొట్టాలి , గ్రామాలనుంచి బహిష్కరించాలి ! ప్రస్తుతం భారతదేశంలో తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్లో లో జరుగుతున్న పార్లమెంటు ఎన్నికలు ఎన్నికలను రెండు రకాలుగా మనం పరిశీలించాలి ! ఇండియా కూటమి ఒకవైపు ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతుంది !రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయండి మోడీ కంటే దేశాన్ని అభివృద్ధి చేసి చూపుతా అని కాంగ్రెస్ పార్టీ ప్రజలకు వాగ్దానం చేస్తుంది ! అట్లాగే ఎన్ డి ఏ కూటమి బిజెపి నరేంద్ర మోడీ , అమిత్ షా , భారత ప్రజలు బిజెపికి 400 ఎంపీ సీట్లు ఇచ్చి గెలిపించండి భారతదేశంలో ఉన్న రాజ్యాంగాన్ని సమూలంగా మేము మారుస్తాం అనే సింగల్ ఏకైక ఏజెండాతో బిజెపి ఎన్నికల ప్రచారంలో దూకుడుగా ముందుకు వస్తుంది ! ఈ రెండు పార్టీల విషయం తెలుగు రాష్ట్రాల ప్రజలు చాలా సున్నితంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది ! కాంగ్రెస్ పార్టీ 50 సంవత్సరాలు భారతదేశన్ని పరిపాలించింది కానీ ప్రజల సమస్యలు పూర్తిగా పరిష్కరించడంలో విఫలమైంది అందుకే కాంగ్రెస్ పార్టీని ఓడించి ప్రజలు బిజెపి పార్టీకి అధికారాన్ని అప్పజెప్పారు , ఈ పది సంవత్సరాల బిజెపి పాలనను మనం పరిశీలించాల్సిన అవసరం ఉంది ! భారతదేశంలో విద్య వైద్యం పూర్తిగా ప్రైవేటు వ్యక్తులకు ధారా దత్తం చేసింది , దేశంలో నిత్యవసర సరుకులు ఎన్నడూ లేనంత పెంచింది , సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నరేంద్ర మోడీ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేకపోయాడు , ఉద్యోగాలు ఇవ్వడం చేతగాని బిజెపి ప్రభుత్వం దేశంలో లక్షలాది మంది ఉద్యోగాలు కోల్పోవడం జరుగుతుంది , బిజెపి పార్టీ ప్రైవేట్ కారణమూలంగా ! భారతదేశంలో అతి ముఖ్యమైనటువంటి అంశం డిఫెన్స్ అంటే మిలటరీ రంగానికి సంబంధించింది , ఆ మిలటరీ రంగాన్ని కూడా అడ్డ కూలీల స్థాయికి దిగజారిసింది బిజెపి పార్టీ , అంటే మిలిటరీ రిక్రూట్మెంట్ స్థానంలో అగ్నిపతి అనే ఒక పేరుతో ఎవరి పడితే వారిని ఎలాంటి ఫిట్నెస్ లేకుండా ఉన్న వ్యక్తులను కూడా రిక్రూట్ చేసుకొని దేశ అంతర్గత భద్రతకు ముప్పు వాటిలే విధంగా బిజెపి ప్రభుత్వం పూనుకున్నది ! భారతదేశంలో రాజ్యాంగ పరిధిలో మాట్లాడుతున్న , పోరాడుతున్న ప్రశ్నిస్తున్న ప్రజలను , వ్యక్తులను సామాజిక కార్యకర్తలను ప్రతిపక్ష నాయకులను ఊపా కేసుల పేరుతో వేలాది మందిని జైల్లో పెట్టింది బిజెపి ప్రభుత్వం ! మరొకసారి బిజెపి పార్టీని భారతదేశంలో ప్రజలు ఓట్లు గనక వేస్తే ఎక్కువ నష్టం హిందూ ప్రజలకే జరుగుతుంది ! వ్యవసాయ రంగాన్ని ప్రైవేటుపరం చేస్తారు ! వ్యవసాయ బాయిలకు మీటర్లు బిగించి రైతుల నుండి ముక్కు పిండి కరెంటు బిల్లులు వసూలు చేస్తారు ! అంటే వ్యవసాయం చేసే సంఖ్య భారతదేశంలో ఒకరకంగా హిందువుల సంఖ్య ఎక్కువ ఉంది ! అంటే మళ్ళీ బీజేపీ గెలిస్తే హిందూ రైతులకే ఎక్కువ నష్టం జరుగుతుంది, అందుకే హిందూ ఓటర్లు బిజెపి పార్టీ మూర్ఖ మైన విధానాలను వ్యతిరేకించి బిజెపిని ఓడించవలసిన బాధ్యత హిందూ ప్రజలపైనే ఉంది ! నిజం నిజం రోజు నిజం మీ ధైర్యం -- భారత ప్రజల మిత్రుడు ఎరుకల రాజన్న ! జై కిసాన్ జై స్వతంత్ర సమరయోధులు 9912776640 తన నెంబర్ పేర్కొన్నారు.

# లోక్‌సభ కాగానే స్థానిక సమరం..

**- ఈ వేడిని ఇలాగే కొనసాగించాలని సీఎం నిర్ణయం**

**- పంచాయతీ ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఇప్పటికే ఆదేశాలు**

**- అధికారుల కసరత్తులు షురూ**




హైదరాబాద్: లోక్‌సభ ఎన్నికలు కాగానే రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయా..? అందుకనుగుణంగా అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారా..? అంటే అవుననే అంటున్నాయి ప్రభుత్వ వర్గాలు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో గెలవటం ద్వారా వచ్చిన జోష్, ప్రస్తుత లోక్‌సభ ఎలక్షన్లలో అత్యధిక సీట్లలో గెలుస్తామనే విశ్వాసం వెరసి అధికార పార్టీ, రాబోయే ఎన్నికలన్నింటిలో ఇదే హవాను కొనసాగించాలని భావిస్తోంది. తద్వారా కార్యకర్తలు, నాయకుల్లో నూతనోత్సాహాన్ని ప్రోది చేయటంతోపాటు కాంగ్రెస్‌కు మరిన్ని జవసత్వాలు వచ్చే విధంగా పరిస్థితిని తీర్చిదిద్దాలని సీఎం రేవంత్ భావిస్తున్నారు. ఎన్నికలన్నీ వరసగా అయిపోతే ఆ తర్వాత పాలనపై పట్టు సాధించవచ్చంటూ ఆయన ఇటీవల తన సన్నిహితులతో చెప్పినట్టు సమాచారం. ఆ రకంగా ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖరరెడ్డి మాదిరిగా తాను కూడా హస్తం పార్టీలో ఒక పెద్ద లీడర్‌గా నిలవాలన్నది ఆయన వ్యూహంగా కనబడుతున్నది. ఈ క్రమంలోనే పంచాయతీ నుంచి పార్లమెంటు దాకా కాంగ్రెస్ ఆధిపత్యాన్ని కొనసాగించాలని ఆయన భావిస్తున్నారు. అందుకే లోక్‌సభ ఎన్నికలు కాగానే లోకల్ బాడీ ఎన్నికలను నిర్వహించాలంటూ సీఎం ఉన్నతాధికారులకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంలో పంచాయతీ పాలకవర్గాల కాలపరిమితి గత ఫిబ్రవరి ఒకటితో ముగిసింది. గ్రామాల్లో ఇప్పుడు ప్రత్యేకాధికారుల పాలన నడుస్తోంది. అంటే పాలకవర్గాలు లేక ఇప్పటికే మూణ్నెల్లు గడించిందన్నమాట. లోక్‌సభ ఎన్నికలు ముగిసి, ఫలితాలు రావాలంటే జూన్ మొదటి వారం వరకూ వేచి చూడాల్సిందే. ఆ రకంగా మరో రెండు నెలలు, మొత్తంగా ఐదు నెలలపాటు పాలకవర్గాలు లేకుండానే పంచాయతీలు కొనసాగనున్నాయి. ఎంపీటీసీలు, జడ్పీటీసీల కాలపరిమితి కూడా వచ్చే జూన్ మూడుతో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఎంపీ ఎన్నికలైన వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని, ఈ విషయంలో ఎలాంటి ఆలస్యం చేయొద్దని సర్కారు ఆదేశించింది. ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘం సంబంధిత కార్యచరణను చేపట్టిందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. బీఆర్ఎస్ హయాంలో తండాలను పంచాయతీలుగా మార్చారు. వాటితోపాటు కొన్ని శివారు ప్రాంతాలను కూడా పంచాయతీలుగా ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో పాత వాటితోపాటు కొత్తవాటి జాబితా, ఓటర్లు, పోలింగ్ బూత్‌ల సంఖ్య తదితరాంశాలను తాజా పరచాలంటూ ఎన్నికల సంఘం జిల్లాల అధికారులకు సూచించినట్టు సమాచారం. మరోవైపు నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి కూడా త్వరలోనే ఎన్నికల జరగనుంది. ఆ స్థానంలో బీఆర్ఎస్ నుంచి గెలుపొందిన పల్లా రాజేశ్వరరెడ్డి మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యేగా గెలుపొందిన విషయం విదితమే. అందువల్ల అక్కడ ఉప ఎన్నిక జరగబోతున్నది. ఇటు స్థానిక సమరం, అటు ఎమ్మెల్సీ సమరం ఈ రకంగా లోక్‌సభ ఎన్నికల తర్వాత కూడా రాష్ట్రంలో ఎలక్షన్ ఫీవర్ కొనసాగనుందన్నమాట.

# ఇసుక అక్రమాల పై సుప్రీం సీరియస్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30: అక్రమ ఇసుక తవ్వకాలను తక్షణమే నిలిపివేయాలని అనుమతులు ఉన్న చోట కేవలం మాన్యువల్ గా మాత్రమే ఇసుకను తీయాలని ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలిచ్చింది.అక్రమాలకు పాల్పడిన వారిపై నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఎన్జీటిని సుప్రీంకోర్టు ఆదేశించింది. అక్రమ ఇసుక తవ్వకాలు జరపడం లేదని అఫిడవిట్ రూపంలో ఇవ్వాలని కాంట్రాక్ట్ సంస్థ జేపీ వెంచర్స్‌కు కూడా ఆదేశాలు జారీచేసింది. పిటీషనర్ నాగేంద్ర కుమార్ అక్రమ ఇసుక తవ్వకాలపై రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేయాలని సూచించింది. పిటీషనర్ ఫిర్యాదుల పైన వెంటనే చర్యలు తీసుకోవాలని కూడా ఏపీ ప్రభుత్వానికి సుప్రీం ధర్మాసం ఆదేశాలు జారీ చేసింది. అక్రమ ఇసుక తవ్వకాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ చట్టాల మేరకు ఎఫ్ఐఆర్ దాఖలు చేసినా చర్యలు తీసుకోవాలని ఆదేసించింది. తదుపరి విచారణ మే 10కి వాయిదా వేసింది. ఎన్నికలు ఉన్నందున అఫిడవిట్ దాఖలుకు సమయం ఎక్కువ కావాలని రాష్ట్ర ప్రభుత్వ తరపు న్యాయవాది సుప్రీంకోర్టును కోరారు. కానీ సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఎన్నికల కన్నా పర్యావరణ అంశాలే ముఖ్యమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. రాష్ట్రంలో కేవలం 40 రీచ్‌లలో మాత్రమే మాన్యువల్ మైనింగ్ కు అనుమతి ఉంది. అయినా, 500పైగా రీచ్‌లలో యంత్రాలతో ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయి. ఈ నెల 19వ తేదీన మేం పర్యటించిన సమయంలో గోదావరి నది వద్ద అక్రమ ఇసుక మైనింగ్ జరుగుతోందని ఎన్జీటీ విచారణలో తేలింది. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం జొన్నాడ గ్రామంలో జేసీబీలతో తవ్వకాలు సాగిస్తుండటాన్ని గుర్తించాం. గుంటూరు, కృష్ణా జిల్లాల్లో ఎలాంటి పర్యావరణ అనుమతులు లేకుండా ఇసుక మైనింగ్ జరుగుతోంది. ఈ ఏడాది జనవరి 17, 19 తేదీల మధ్య మేం పరిశీలించినప్పుడు... జీసీకేసీ ప్రాజెక్ట్స్ అండ్ వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ దాదాపు 2.2 టన్నుల కెపాసిటీ బకెట్ సైజ్‌లు కలిగిన జేసీబీ, హిటాచీ యంత్రాలతో అక్రమ ఇసుక తవ్వకాలు జరుగుతోంది. రోజంతా ఎడతెరిపి లేకుండా ఈ తవ్వకాలు సాగుతున్నాయి. తవ్వకాలు జరుగుతున్న రీచ్‌లలో ఏ ఒక్కదానికీ పర్యావరణ అనుమతులు లేవు. రీచ్‌ల ఏర్పాటుకు కాలుష్య నియంత్రణ మండలి అనుమతులూ తీసుకోలేదు. గనుల శాఖ నుంచి సంబంధిత రీచ్‌లను లీజుకు తీసుకున్నట్లు కూడా లేదని గుర్తించింది. ఆంధ్రప్రదేశ్‌లో ఇసుక తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ గత ఏడాది తీర్పు ఇచ్చింది. మొత్తం 110 ఇసుక రీచ్‌లలో వెంటనే తవ్వకాలు నిలిపేయాలని ఆదేశించింది. ఇసుక తవ్వకాలపై నాగేంద్రకుమార్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపింది. సుప్రీం కోర్టు ఆదేశాలను ఎన్జీటీ తన తీర్పులో పేర్కొంది. భారత అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు కేవలం అరణియార్ నదిలోని పద్దెనిమిది ఇసుక రీచ్‌లకే పరిమితం కాదని వెల్లడించింది. తమ అదేశాలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదని, ట్రైబ్యునల్ తీర్పుకు వక్రభాష్యం చెప్పిందని అసహనం వ్యక్తం చేసింది. రాష్ట్ర పర్యావరణ అంచనా కమిటీ ఉత్తర్వులను అమలు చేయాలని ఎన్జీటీ పేర్కొంది. పర్యావరణ అనుమతులు తీసుకునే వరకు తవ్వకాలు చేపట్టరాదని ఉత్తర్వులు జారీ చేసింది. ఇసుక అంశం ఏపీలో ఎప్పుడూ సంచలనంగా మారుతోంది. తాజాగా ఉత్తర్వులతో ఎన్నికల సమయంలో ఏపీ ప్రభుత్వానికి మరింత ఇబ్బందికరంగా మారనుంది.

# జోరుగా ఇసుక అక్రమ రవాణా

**- పగలు, రాత్రి తేడా లేకుండా రవాణా**




టేకులపల్లి: యథేచ్ఛగా ప్రకృతి సంపద అయిన ఇసుకను కొల్లగొడుతూ ఇసుక మాఫియా సొమ్ము చేసుకుంటున్నవైనమిది. కొత్తగూడెం జిల్లాకు కూతవేటి దూరంగా ఉన్న టేకులపల్లి మండల కేంద్రంలోని అని శెట్టిపల్లి మొరేడు వాగు పరిసర ప్రాంతాలైన ఇక్కడ కొంత మంది అక్రామర్జనే ధ్యేయంగా అలవాటు పడి, కొందరు పగలు, రాత్రి తేడా లేకుండా ఇసుక రవాణా చేస్తున్నారు. మండలంలోని కోయగూడెం ఓసి, చిన్న మొర్రేడు, పెద్ద మొర్రేడులో టన్నుల కొద్ది ఇసుకను తరలిస్తూ రూ.లక్షలను వెనకేసుకుంటున్నారు. టేకులపల్లి మండలంలోని మంగ్య తండా, కొత్త తండా, బొమ్మనపల్లి, కోయగూడెం, మద్రాస్ తండా, సుక్కలబోడు, కిష్టారం ఒడ్డు గుంపు, లచ్చగూడెం, కోయగూడెం, పెట్రాం చలక, టేకులపల్లి, బోడు, బర్లగూడెం, ఎర్రాయిగూడెం మద్దిరాల తండ గ్రామాలలో సంబంధిత ట్రాక్టర్ ఓనర్లు ఈ ఇసుక దందా జోరుగా నడిపిస్తూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారనే విమర్శలు ఉన్నాయి. వాగులో నుంచి ప్రతి రోజూ ఇసుక రవాణా యథేచ్ఛగా జరుగుతున్నా అధికారులు సైతం అటు వైపు కన్నెత్తి చూడటం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండల కేంద్రంలో ఎలాంటి ప్రభుత్వ ఇసుక రిచ్ లేనప్పటికీ ఇసుకాసురులు ప్రతి రోజూ రాత్రి, పగలనే తేడా లేకుండా భారీగా ఇసుకను తోడేస్తూ అక్రమంగా రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పల్లెల్లోని వినియోగదారుల అవసరమే అవకాశంగా మార్చుకొని అక్రమార్కులు అందినకాడికి దండుకుంటున్నారు.

**లోడుకు రూ.4 వేల పైనే**

ఒక్క ట్రాక్టర్ లోడుకు దొడ్డు ఇసుకకు రూ.3 వేల నుంచి రూ.4వేల వరకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. సన్న ఇసుక కావాలంటే అదే వాగులో కూలీలతో పట్టపగలే జాలిపట్టి సన్న ఇసుకను ఒక్కో లోడుకు రూ.5 వేల నుంచి రూ.7వేల వరకు విక్రయిస్తున్నారు. ఇంత దర్జాగా అక్రమార్కులు వాగులోనే ఇసుకను జాలి పట్టి మరి సరఫరా చేస్తున్నారంటే ఇదంతా అధికారులకు తెలియకుండానే జరుగుతుందా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇసుక అక్రమ రవాణాకు అధికారులే తెరలేపుతున్నారెమోనని గ్రామాల్లో పలువురు ఆరోపణలు చేస్తున్నారు. వాగులో ఇసుకాసురులకు ఒక వరంగా మారిందని, పట్టపగలే ఇసుకను ఇష్టారాజ్యంగా తరలిస్తుండడం గమనార్హం. అడ్డగోలుగా ఇసుక అక్రమ రవాణా వల్ల భూగర్భ జలాలు ఆడుగంట్టుతున్నాయని చుట్టుపక్కల రైతులు వాపోతున్నారు. సంబంధిత రెవెన్యూ, మైనింగ్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఫలితం మాత్రం శూన్యంగా మారిపోయిందని వాగులో పరిసరాల ప్రాంతాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాల్సిన రెవెన్యూ, మైనింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండడంతో అక్రమార్కులు అదే అదునుగా ఇసుక రవాణా జోరుగా కొనసాగిస్తు న్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇసుక మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని రైతులు, గ్రామస్తులు కోరుతున్నారు.

# వేసవిలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

**- ఆయిల్ ఫామ్ సాగులో తీసుకోవలసిన జాగ్రతలు**










అశ్వారావుపేట: వేసవి కాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు దృష్ట్యా ఆయిల్ ఫాం సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,యాజమాన్య పద్ధతులు పై ఉద్యాన శాఖ,ఆయిల్ ఫెడ్ అధికారులు సందీప్,బాలక్రిష్ణలు రైతులకు పలు సూచనలు ఇస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణలో 2 లక్షల ఎకరాల్లో, సాగునీటి వసతి తో రైతులు ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తున్నారు. ఇందులో దాదాపు 45 వేల ఎకరాలలో తోటలు కాత దశలో ఉన్నాయి. సుమారు 1.5 లక్షల ఎకరాలలో లేత తోటలు ఉన్నాయి.మంచి యాజమాన్య పద్ధతులు పాటించిన రైతులు, పది సంవత్సరాలు పైబడిన ఆయిల్ పామ్ పంట నుండి సాలీనా ఎకరాకు సరా సరి 10 - 12 టన్నుల గెలలు దిగుబడి సాధిస్తున్నారు. వేసవి కాలంలో అనగా ఏప్రిల్, మే మాసాల్లో ఉష్ణోగ్రతలు దృష్టిలో ఉంచుకొని, కొత్తగా వేసిన లేత ఆయిల్ పామ్ ఎదిగిన ఆయిల్ పామ్ పంట పెరుగుదలను కాపాడుకుంటూ, మంచి దిగుబడి సాధించేందుకు దిగువ సూచించిన యాజమాన్య పద్ధతులను రైతులు పాటించాలి.

1)ఒకటి నుండి మూడు సంవత్సరముల వయస్సు గల ఆయిల్ పామ్ తోటలలో, మొక్కకు మూడు అడుగుల దూరంలో జనుము ను పచ్చి రొట్టఎరువు పంటగా నాటుకోవాలి.జనుము పూత కు వచ్చిన వెను వెంటనే చిన్న చిన్న ముక్కలుగా కోసి పాదు లో చుట్టూ వేయాలి.

2)ప్రతి ఆయిల్ పామ్ మొక్కకు ఇరువైపులా ఒక్కో మైక్రో జెట్ (30 లీటర్లు లేదా 40 లీటర్లు డిశ్చార్జ్ అయ్యేవి) అమర్చుకోవాలి.వేసవిలో చిన్న మొక్కలకు రోజుకు 150 - 165 లీటర్ల నీటిని అందించాలి. చెట్టుకు ఇరు పక్కల ఒక్కో జెట్ కు గంటకు 40 లీటర్ల సరఫరా సామర్థ్యం ఉన్నట్లయితే, రోజుకు 2 గంటలు నీరు అందివ్వాలి.ఎదిగిన ఆయిల్ పామ్ తోటల్లో వేసవి కాలంలో ప్రతి చెట్టుకు రోజుకు 250 నుంచి 330 లీటర్ల నీటిని అందించాలి.

4)మూడేళ్ళ లోపు వయసున్న ఆయిల్ పామ్ మొక్కల్లో ని పూ గుత్తులు ను ప్రతి నెల అబ్లైషన్ సాధనం తో (రెండు సార్లు) తొలగించాలి.

5)అవసరం మేరకు మాత్రమే (అన్ని చెట్లు కాకుండా) ఎండిన, విరిగిన లేదా చీడపీడలు ఆశించిన ఆకులను మాత్రమే తొలగించాలి. చెలుపు లేదా వృధాగా పచ్చి ఆకులను నరక రాదు.

6)ఆయిల్ పామ్ తోటలలో అంతర పంటలు వేసి నట్లయితే,ఆయిల్ పామ్ తో పాటు అంతర పంటలకు కూడా సిఫారసు మేరకు నీరు తప్పనిసరిగా అందేలా చూసుకోవాలి.

7)ఆయిల్ పామ్ రైతులు,రైతు డైరీలు లో సిఫారసు చేసిన పద్ధతిలో పోషకాలను తప్పనిసరిగా అందించి అట్టి వివరాలను రైతు డైరీలు లో నమోదు చేయాలి.

8)ఎదిగిన ఆయిల్ పామ్ తోటల్లో గెలలు కోసిన తరువాత,నరికి ముక్కలు చేసిన ఆయిల్ పామ్ ఆకులను,మగ పూల గుత్తులు ను,మొక్కజొన్న చొప్పను మరియు ఖాళీ ఆయిల్ సామ్ గెలలు ను, పాదు ల్లో మల్చింగ్ గా పరచాలి. ఎదిగిన ఆయిల్ పామ్ తోటల్లో పక్వానికి వచ్చిన ప్రతి గెల ను, అల్యూమినియం కడ్డీని లేదా కత్తిని ఉపయోగించి కోయాలి. ఎదిగిన ఆయిల్ పామ్ తోటలకు,నెలకు ఎకరాకు 5 కేజీల యూరియా,3 కేజీల డిఎస్,5 కేజీల మ్యూరేట్ ఆఫ్ పొటాష్,2.5 కేజీల మెగ్నీషియం సల్ఫేట్ ను,ఒక కేజి బొరాక్స్ ను విడి విడి గా, నీటిలో కరిగించి ఫెర్టిగేషన్ ద్వారా మొక్కలకు అందించాలి. ఇలా చేయడం వలన సమయం మరియు ఎరువులపై ఖర్చు కూడా ఆదా చేయవచ్చు.

11)ఆయిల్ పామ్ తోటల్లో ఎక్కువగా పోషక లోపాలు కనిపించి నట్లైతే మట్టి మరియు పత్ర విశ్లేషణ కొరకు నమూనాలు (క్రితం పంప నట్లయితే) సిఫార్సు చేసిన రీతిలో సేకరించి విశ్లేషణ కొరకు పంపాలి.

12)ఆయిల్ పామ్ కంపెనీలు, జిల్లా ఉద్యాన అధికారులు ఇట్టి సమాచారాన్ని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మరియు రైతుల వాట్సాప్ గ్రూపుల ద్వారా విస్తృతంగా రైతులకు చేర వేయాలి.

ఆయిల్ ఫామ్ పంట గురించి ఇతర సమాచారం కొరకు ICAR-Indian Institute of Oil Palm Research (IIOPR), Pedavegi వారు, ఆయిల్ పామ్ పంట సాగు లోని మెళుకువలను, చిత్రాలు గా యూట్యూబ్ లో పొందుపరిచారు, వాటిని గాని, ICAR - HOPR వారి ఆయిల్ పామ్ పంట సాగు లోని మెళకువలపై గూగుల్ ప్లేస్టోర్ లో పొందుపరచిన మొబైల్ యాప్స్ ను ఉచితంగా డౌన్లోడ్ చేసుకుని, ఉపయోగించుకోవాలని మనవి.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై భూకబ్జా, అవినీతి కేసులు

వరంగల్, ఏప్రిల్ 30: తనపై సంచలన వ్యాఖ్యలు చేసిన తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కౌంటర్ ఇచ్చారు. బస్సు యాత్రలో భాగంగా వరంగల్ రోడ్డులో కేసీఆర్ తనను టార్గెట్ చేసి మాట్లాడారని.. తాను ఎవర్నీ మోసం చేయలేదని, అయితే వరంగల్ ప్రజలతో పాటు, యావత్ తెలంగాణ ప్రజల్ని మోసం చేసిన వ్యక్తి కేసీఆర్ అంటూ కడియం శ్రీహరి మండిపడ్డారు. కడియం శ్రీహరి మోసగాడు అని కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై కడియం ఘాటుగా స్పందించారు. హనుమకొండలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కడియం శ్రీహరి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగా చేసిన వారిపై ఎన్నో రకాల అవినీతి కేసులు ఉన్నాయని ఆరోపించారు. కేసీఆర్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా చేసిన వారిపై భూకబ్జా, అవినీతి, ఫోన్ ట్యాపింగ్ కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. కేసీఅర్ వరంగల్ జిల్లాను ఆరు ముక్కలు చేశాడని, కాకతీయులు మాకు ఇచ్చిన వారసత్వాన్ని ముక్కలు ముక్కలు చేశారని కడియం మండిపడ్డారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో దయనీయ పరిస్థితులను తీసుకువచ్చింది కేసీఆర్ అని కడియం శ్రీహరి అన్నారు. 3 నెలల్లో ఏదో అద్భుతం జరుగుతుందని కేసీఆర్ అంటున్నాడని, పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఒక్క సీటు కూడా గెలవకుంటే కేసీఆర్ పార్టీ బీఆర్ఎస్ మూతపడబోతుంది కడియం శ్రీహరి ఎద్దేవా చేశారు.లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ మధ్యే పోటీ ఉంటుందని.. బీఆర్ఎస్ పార్టీ మూడో స్థానానికి పరిమితం అవుతుందని సెటైర్లు వేశారు. మాజీ సీఎం కేసీఆర్ తనపై విమర్శలు చేయడం మానుకొని పార్టీని కాపాడుకునే పని చేస్తే బెటర్ అని సలహా ఇచ్చారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మీద సరైన ఆధారాలు ఉన్నాయి కనుక అధికారులు ఆమెను అరెస్ట్ చేసి జైల్లో పెట్టారని కడియం అన్నారు. కవిత వల్ల ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఆగమయ్యాడని కడియం అన్నారు. కేసీఆర్ వరంగల్ పార్లమెంట్ స్థానంలో ప్రజలకు సంబంధం లేని వ్యక్తిని తీసుకువచ్చి అభ్యర్థిగా పెట్టాడని.. దాని వల్ల ఎవరికీ ప్రయోజనం ఉండదన్నారు.

నన్ను తిట్టడానికే రాజయ్యను వాడుతున్న కేసీఆర్! కడియం శ్రీహరిని తిట్టడానికి రాజయ్యను ప్రత్యేకంగా కేసీఆర్ జీతానికి పెట్టుకున్నాడని కడియం శ్రీహరి ఎద్దేవా చేశారు. తనకు శత్రువైనా, వరంగల్ బీఆర్ఎస్ టిక్కెట్ రాజయ్య లాంటి వాడికి ఇస్తేనే ఇక్కడ బిఆర్ఎస్ పార్టీ బతికేదని కడియం అన్నారు. బీజేపీని గెలిపించదానికే కేసీఆర్ డమ్మీ అభ్యర్థిని పెట్టాడన్నారు. వరంగల్ మాస్టర్ ప్లాన్ కోసం 10 సార్లు కేసీఆర్ ను ప్రాధేయపడ్డానని చెప్పారు. వరంగల్ కు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేదు రింగ్ రోడ్డు లేదన్నారు. వరంగల్ అంటే కేసీఆర్ కు కోపం, వ్యతిరేకత అని ఇక్కడ ప్రశ్నించే వాళ్ళు ఎక్కువగా ఉంటారనే భయం కేసీఆర్‌కు ఉందని కడియం శ్రీహరి ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# జేఈఈ అడ్వాన్స్ రిజిస్ట్రేషన్ ప్రారంభం

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా ఉన్న 23 ఐఐటీల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను బీటెక్ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ అడ్వాన్స్డ్ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైనట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీయే) ప్రకటన వెలువరించింది. ఇప్పటికే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం కావడంతో అభ్యర్థులు ముమ్మరంగా దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేసే పనిలో పడ్డారు. ఈ ఏడాది రెండు సార్లు నిర్వహించిన జేఈఈ మెయిన్స్‌లో పరీక్షలలో నిర్ణీత కటాఫ్ పర్సంటైల్ సాధించిన అభ్యర్థులు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు.

మే 7వ తేదీతో దరఖాస్తులు ముగుస్తాయి. చివరి తేదీ వరకు నిరీక్షించకుండా ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని ఎన్టీయే సూచించింది. మే 7వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరణకు అవకాశం ఉంటుంది.తొలుత నిర్ణయించిన ప్రకారం ఏప్రిల్ 21 నుంచి 30 వరకు జేఈఈ అడ్వాన్స్డ్ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ జరగవల్సి ఉంది. అయితే కొన్ని కారణాల రిత్యా షెడ్యూల్‌లో మార్పులు చేసినట్లు ఐఐటీ- మద్రాస్ ప్రకటించింది. అయితే పరీక్ష తేదీలో మాత్రం ఎలాంటి మార్పులు చేయలేదు. తొలుత ప్రకటించిన విధంగానే జేఈఈ అడ్వాన్స్డ్ 2024 పరీక్ష మే 26వ తేదీన యథావిధిగా నిర్వహించనున్నారు. ఈ పరీక్ష రాసేందుకు 2.5 లక్షల మందికి మాత్రమే అర్హత ఉంటుంది. జేఈఈ మెయిన్ సెషన్ 1, 2లకు కలిపి మొత్తం 24 లక్షల మంది ఈ ఏడాది పోటీ పడిన సంగతి తెలిసిందే.దరఖాస్తు ఫీజు చెల్లింపులు మే 10వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు అవకాశం ఇచ్చారు. అడ్మిట్ కార్డులు మే 17 నుంచి 26 వరకు వెబ్‌సైట్లో అందుబాటులో ఉంచుతారు. మే 26వ తేదీన ఉదయం పేపర్ 1 పరీక్ష ఉదయం 9 నుంచి 12 గంటల వరకు జరుగుతుంది. మధ్యాహ్నం సెషన్‌లో పేపర్ 2 పరీక్ష 2.30 నుంచి 5.30 గంటల వరకు నిర్వహిస్తారు.

ఇక మే 31న రెస్పాన్స్ షీట్లు అందుబాటులోకి తీసుకొస్తారు. ప్రైమరీ ఆన్సర్ కీ జూన్ 2న విడుదల చేస్తారు. ఆన్సర్ కీపై అభ్యంతరాల స్వీకరణ అనంతరం జూన్ 9న ఉదయం 10 గంటలకు ఫలితాలతోపాటు ఫైనల్ ఆన్సర్ 'కీ' కూడా విడుదల చేస్తారు. ఆర్కిటెక్చర్ ఆప్టిట్యూడ్ టెస్ట్ రిజిస్ట్రేషన్ జూన్ 9వ తేదీ ఉదయం 10 గంటల నుంచి 10వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుంది. జూన్ 10 నుంచి జోసా కౌన్సెలింగ్ ప్రారంభంకానుంది

# పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణను

## భారీ మెజారిటీతో గెలిపించాలి

### ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి: మండలంలోని నిమ్మనపల్లి, నిట్టూరు, తుర్కల మద్దికుంట, కాసులపల్లి, పాలితం, గోపయ్యపల్లి గ్రామాలలో సోమవారం పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీఅభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో హామీ ఇచ్చిన గ్యారంటీ పథకాలను చిత్త శుద్ధితో అమలు చేస్తుందో ఈ పార్లమెంటు ఎన్నికల లో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ మన కోసం 5 న్యాయ గ్యారంటీలు అయిన రైతులందరికీ కనీస మద్దతు ధర , ఉపాది హామీ కూలీలకు రోజుకు రూ. 400 పెంపు, ప్రతి పేద కుటుంబ మహిళకు ఏటా లక్ష రూపాయలు, రూ. 25 లక్షల వరకు క్యాష్ లెస్ వైద్య సాయం అందేలా హెల్త్ స్కీం, నిరుద్యోగులకు 30 లక్షల ఉద్యగాల కల్పన అనే పథకాలను ప్రవేశపెట్టారని వాటిని కూడా కేంద్రంలో మన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తప్పకుండా అమలు చేస్తుందన్నారు. పదేళ్లు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం గాని, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతితో, అధిక ధరలు, నిరుద్యోగంతో ప్రజలను మోసం చేశాయని విమర్శించారు. మన పెద్దపల్లి నియోజకవర్గంలో, పార్లమెంటు పరిధిలో గడ్డం వంశీ కృష్ణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలందరిని కోరారు. మళ్ళీ తిరిగి సంతోష వంతమైన ఇందిరమ్మ రాజ్యం రావాలంటే మే 13 న హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. మన పెద్దపల్లి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే, వారి నాయకులు ఇసుక, మట్టి మాఫీయా చేసి ప్రజా సంపదను, రైతులను తాలు పేరిట అడ్డగోలుగా దోచుకున్నారని అన్నారు. కానీ మన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తరుగు పేరిట నిలువు దోపిడీ అనేది లేకుండా, వడ్ల కటింగ్ లేకుండా రైతులందరికీ మేలు చేశామని ఈ సందర్భంగా తెలియజేశారు.

బి.ఆర్.ఎస్, బిజెపి పార్టీల వారికి ప్రజలందరూ ఓటు అనే ఆయుధంతో తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్స్ కోసం బీజేపీ కసరత్తు

హైదరాబాద్: గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పైన బిజెపి కసరత్తు ప్రారంభించిందా? ఆశావాహులు ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారా? అభ్యర్థి ఎవరైతే విజయ అవకాశాలు ఎక్కువగా ఉంటాయో బిజెపి లెక్కలు వేస్తుందా? గతంలో నాలుగో స్థానంలో ఉన్న బిజెపి ఈసారి గెలవడానికి ఎలాంటి ప్రణాళికన రూపొందిస్తుంది? పార్టీ వర్గాల్లో ఎలాంటి చర్చ జరుగుతుంది? వాచ్ దిస్ స్టోరీ.పట్టభద్రుల నియోజక వర్గం ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదల అయింది.. కమలం పార్టీ నుండి అభ్యర్థి ఎవరు అనే చర్చ జరుగుతుంది... గ్రాడ్యుయేట్ లో బీజేపీ పట్టు ఉందనే ఉద్దేశ్యం తో పలువురు బీజేపీ నేతలు ప్రయత్నాలు మొదలు పెట్టినట్టు సమాచారం .... వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల నియోజక వర్గ ఉప ఎన్నికకు షెడ్యూల్ వచ్చింది.... మే 27 న ఎన్నిక జరగనుంది... పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యే గా ఎన్నికైన తరవాత ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడం తో ఉప ఎన్నిక వచ్చింది .. ప్రధానంగా మూడు పార్టీలు ఈ సీటు ను కైవసం చేసుకునేందుకు ప్రయత్నం చేసుకుంటున్నాయి... కాంగ్రెస్ ఇప్పటికే అభ్యర్థి నీ ప్రకటించింది... కమలం పార్టీ నుండి అభ్యర్థి ఎవరు అనే చర్చ జరుగుతోంది...గత ఎన్నికల్లో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి పోటీ చేశారు.... బీజేపీ నాలుగో స్థానం లో నిలిచింది... ఈ సారి చాలా మందే పోటీ పడుతున్నారు...

వాతావరణం బాగుందని భావిస్తున్నారు ఆశావహులు....గత ఎన్నికల్లో పోటీ చేసిన ప్రేమేందర్ రెడ్డి ఈ సారి కూడా తనకే టికెట్ ఇవ్వాలని అడుగుతున్నారని తెలుస్తుంది... మరో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు కూడా టికెట్ ఆశిస్తున్నారని పార్టీలో చర్చ జరుగుతుంది... టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేసుకుంటున్నారనీ పార్టీ వర్గాలు అంటున్నాయి...

ఇక మరో బిజెపి సీనియర్ నేత రాష్ట్ర కార్యదర్శి ప్రకాష్ రెడ్డి కూడా టికెట్ ఇవ్వాలని కోరుతున్నారు.... పట్టభద్రుల ఓటర్ల నమోదు కార్యక్రమంలో విసృతంగా పాల్గొన్నారు...ఓటర్ల నమోదు ను కూడా స్వయంగా చెపించుకున్నారు... వీరితో పాటుగా పార్టీ ఆదేశిస్తే పోటీ చేయడానికి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి సిద్ధమంటుందట... ముఖ్యంగా గత గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఈమె పోటీ చేశారు కూడా...కాబట్టి ఆ నియోజకవర్గాల్లో విస్తృతంగా ఓటర్లను కలిసినందున... ఈసారి పార్టీ ఆదేశిస్తే తాను కూడా పోటీ చేస్తానని తన సన్నిహితులతో రాణి రుద్రమదేవి చెప్పినట్లు సమాచారం...వీరితో పాటుగా స్థానిక నేతలు కూడా ఆశపడుతున్నరని తెలుస్తుంది...బీజేపీ నేతలే కాదు ఒకరిద్దరు విద్యా వేత్తలు కూడా సీటు అడుగుతున్నారని తెలుస్తుంది...

విద్యా సంస్థల అధినేత ఎవియన్ రెడ్డి పార్టీ లో చేరి టీచర్ ఎమ్మెల్సీ గా పోటీ చేసి గెలవడం తో వరంగల్ కు చెందిన విద్యా సంస్థల అధినేతలు కన్నేసినట్లు ప్రచారం జరుగుతుంది....ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ప్రకటించి కథనరంగంలోకి దిగగా... ఇక బిజెపి కూడా అభ్యర్థి అన్వేషణలో పడింది... బలమైన అభ్యర్థి కోసం పార్టీ కసరత్తులు చేస్తుంది.. టికెట్ ఆశిస్తున్న నేతలకు పార్టీ జై కొడుతుందా లేక కొత్తగా ఎవరినైనా బిజెపి తెరమీదకి తీసుకొస్తుంది వేచి చూడవలసిందే.

# పట్టభద్రుల నియోజకవర్గంలో పోటా పోటీ

వరంగల్: తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన నాలుగు నెలలకే లోక్ సభ ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికలతో కిందా మీదా పడుతున్న సమయంలోనే మూడు ఉమ్మడి జిల్లాల్లో ప్రభావం చూపేలా మరో ఉపఎన్నిక వచ్చి పడింది. అదే ఖమ్మం, నల్గొండ, వరంగల్, పట్టభద్రుల ఉపఎన్నిక. మూడేళ్ల క్రితం ఎమ్మెల్సీగా పల్లా రాజేశ్వర్ రెడ్డి ఈ స్థానం నుంచి గెలిచారు. ఆయన జనగామ ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయం సాధించారు. దాంతో రాజీనామా తప్పనిసరి అయింది. ఉపఎన్నిక వచ్చేసింది. కాంగ్రెస్ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్నను ప్రకటించారు. ఆయన గతంలోనూ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి రెండో స్థానంలో ఉన్నారు. ఇప్పుడు ఈ స్థానంలో అభ్యర్థుల్ని ప్రకటించడానికి బీజేపీ, బీఆర్ఎస్ కసరత్తు చేస్తున్నాయి. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీల బలం పరిమితంగా ఉంటుంది.విద్యావంతులు ఎవరికి నచ్చితే వారికి ఓటు వేస్తారు. గతంలో విద్యా సంస్థల అధినేత ఉన్న పల్లా రాజేశ్వర్ రెడ్డి.. బీఆర్ఎస్ అభ్యర్థిగా అంగ, అర్థబలాలను ఉపయోగించుకుని విజయం సాధించారు. రెండో స్థానంలో తీన్మార్ మల్లన్న, మూడో స్థానంలో కోదండరాం నిలిచారు. అప్పట్లో కాంగ్రెస్ అభ్యర్థి రేసులో కూడా లేరు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ అధికార పార్టీ హోదాలో ఉండటంతో ముందస్తుగానే అభ్యర్థిని ప్రకటించింది. గ్రాడ్యుయేట్లలో మంచి ఆదరణ ఉన్న తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ ను ఎంపిక చేసుకుంది. ఇక బీఆర్ఎస్ కు ఓ రకంగా ఇది సిట్టింగ్ స్థానం. తమ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి రాజీనామా వల్ల వచ్చిన ఉపఎన్నిక. అందుకే గెలవడం మరింత ప్రతిష్టాత్మకం. కానీ ఇప్పుడు అభ్యర్థిగా ఎవరిని దింపాలన్నది సమస్యగా మారింది. యువతలో మంచి క్రేజ్ ఉన్న నేతను దింపాల్సి ఉంటుంది. ఈ విషయంలో కొంత మంది యువనేతల పేర్లను బీఆర్ఎస్ హైకమాండ్ పరిశీలిస్తోంది. బీజేపీ నుంచి కూడా కొంత మంది నే?తలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఎవరిని ఎంపిక చేస్తారన్నది ఇంకా స్పష్టత రాలేదునల్గొండ, ఖమ్మం, వరంగల్ గ్రాడ్యుయేట్ స్థానం ఎమ్మెల్సీ ఎన్నిక షెడ్యూల్ ఇప్పటికే విడుదలైంది. మే 2వ తేదీన నోటిఫికేషన్ జారీ చేస్తారు. అంటే ఆ రోజు నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. అభ్యర్థులను ఆలోపు ఖరారు చేయాల్సి ఉంది. మే 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరిస్తారు. 13న నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుంది. 27న పోలింగ్, జూన్ 5వ తేదీన కౌంటింగ్ ఉంటుందని ఎన్నికల సంఘం అధికారికంగా ప్రకటించింది. జనగామా నియోజకవర్గం నుంచి పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో తన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. దీంతో ఎన్నిక అనివార్యమైంది. ఇప్పటికే ఎన్నికల సంఘం పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను పూర్తి చేసింది.

# జూన్ 2 తర్వాత హైదరాబాద్.. యూటీ..?

## కలకలం రేపుతున్న కేటీఆర్ కామెంట్స్



హైదరాబాద్, ఏప్రిల్ 30: జూన్ 2 తరువాత హైదరాబాద్ ను కేంద్ర పాలిత ప్రాంతం చేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌ను కాపాడుకోవాలన్నా, రాజ్యాంగాన్ని మార్చకుండా అడ్డుకోవాలన్న శక్తి బీఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఉందన్నారు. కరీంనగర్ జరిగిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని కేటీఆర్ ప్రసంగించారు. కరీంనగర్ ఎంపీగా వినోద్ కుమార్ గెలవటం ఖాయమేనని, బండి సంజయ్ షెడ్ కు పోవటం ఖాయమే కదా? అన్నారు. నిన్న మొన్నటి దాకా గౌరవమిచ్చిన పోలీసులు ఇప్పుడు తోక జాడిస్తున్నారంటూ మండిపడ్డారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు 10-12 సీట్లు రావాలి. అప్పుడు మళ్లీ కేసీఆర్ రాష్ట్ర రాజకీయాలను శాసిస్తారు. కరీంనగర్ ను అభివృద్ధి చేసేందుకు గంగుల కమలాకర్ కష్టపడ్డారు.

ఆయనకు 3 వేల మెజార్టీ రావటం బాధగా అనిపించింది. బీజేపోళు 10 మంది కూడా ఉండరని, కానీ మనం వార్డుకు 3 వందల మంది వరకు ఉంటాం అయినా ఒకరి పేరు చెబితే ఒక్కరికి కోపం వస్తుంది, అలా ఉండొద్దని సూచించారు. మనకు ఒక్క సీటు రాదంటున్నాడు రేవంత్ రెడ్డి. మనం 2 సీట్లు గెలిస్తే కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి రాజీనామా చేస్తానని అంటాడు. ఇక్కడ వినోదన్న గెలిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంట అని బండి అంటున్నాడు. వినోదన్నను గెలిపించి బండి రాజకీయ సన్యాసం తీసుకునేలా చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. 'సిరిసిల్ల, హుజురాబాద్ మంచిగనే ఉన్నాయి. కరీంనగర్, మానకొండూరు, చొప్పదండిలో కూడా బలంగా ఉండాలి. బడా భాయ్ హామీలు ఇచ్చి మోసం చేస్తే... ఇటు చోటా భాయ్ కూడా నోటికి వచ్చినట్లు చెప్పి మోసం చేసిండు. గీతా భవన్ చౌరస్తాలో నిలబడితే కాంగ్రెస్ క్యాండిడేట్ ను ఒక్కడన్న గుర్తుపడుతాడా? జీవన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి గారిని కాదని ఎవరో ముక్కు మొఖం తెలియని వ్యక్తిని నిలబెట్టిన్రు. ఇది మ్యాచ్ ఫిక్సింగ్ కదా ? బండి సంజయ్ ని గెలిపించేందుకు రేవంత్, బండి సంజయ్ ఒక్కటయ్యారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటని కొందరు అంటరు. అసలు బీజేపీ తీస్ మార్ ఖాన్లను ఓడగొట్టిందెవరు? బీజేపీతో మనకు అండర్ స్టాండింగ్ ఉంటే కవిత జైల్లో ఉంటదా? 2014, 2019 లో బీజేపీ హవాను అడ్డుకున్నది కేసీఆర్ కాదా?' అని కేటీఆర్ ప్రశ్నించారు.మల్కాజ్ గిరి, చేవేళ్ల, కరీంనగర్, నిజామాబాద్ లాంటి ప్రాంతాల్లో బీజేపీ కోసం కాంగ్రెస్ డమ్మీ అభ్యర్థులను పెట్టిందని కేటీఆర్ ఆరోపించారు. బండి సంజయ్ కి సబ్జెక్ట్ లేదని, బాష కూడా సరిగ్గా రాదు. కేవలం తెలిసిందల్లా జై శ్రీరామ్ అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. జడ్పీ మీటింగ్ లకు రాడు.

లోక్ సభలో ప్రశ్నలు అడగడు. మనం కూడా జై తెలంగాణ, జై శ్రీరాం, జై భారత్ అందామని బీఆర్ఎస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. 'రాముడు కూడా రాజధర్మం పాటించాలని చెప్పిండు. కరీంనగర్ ప్రాంతానికి బండి సంజయ్ ఏం పని చేసిండు. కరీంనగర్ కు రూపాయి తేలేదు. ఒక్క శిలాఫలకం వేయలేదు. దేశాన్ని నాశనం చేస్తున్న బీజేపీని ఓడిస్తే దేవుళ్లు కూడా సంతోషిస్తారని వ్యాఖ్యానించారు. దేవుడి పేరుతో రాజకీయాలు చేసే వాళ్లకు బుద్ధి చెప్దాం. గాలి తిరుగుడు తిరిగే బండి సంజయ్ కు గుణపాఠం చెప్పాలె. రాహుల్ గాంధీ ప్రధాని మోదీని చౌకి దార్ చోర్ అంటే రేవంత్ రెడ్డి మాత్రం బడే భాయ్ అంటాడు. చోట భాయ్ కచ్చితంగా లోక్ సభ ఎన్నికల తర్వాత బీజేపీలో చేరతాడని' కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు.

# మెట్రో కారిడార్ లో స్కై వాక్..

హైదరాబాద్: శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ మహానగరం కీర్తి కిరీటంలో మరో కలికితురాయి వచ్చి చేరనుంది. హైదరాబాద్ నగరానికి కంఠాభరణం గా ఉన్న మెట్రో రైల్ మరింత విస్తరించేందుకు అడుగులు వేగంగా పడుతున్నాయి.

హైదరాబాద్ నగరంలో మెట్రో రైలు ఇప్పటివరకు కొన్ని ప్రాంతాలను మాత్రమే కలుపుతోంది. అయితే దీనిని అన్ని ప్రాంతాలకు విస్తరించేందుకు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సంకల్పించింది. పాతబస్తీ ప్రాంతానికి కూడా మెట్రో సౌకర్యం కల్పించేందుకు ఇటీవల పనులకు రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ విస్తరణలో భాగంగా నాగోల్ నుంచి చాంద్రాయణ గుట్ట మీదుగా మెట్రో స్టేషన్లు, రైల్వే లైన్ నిర్మిస్తారు. సుమారు 14 కిలోమీటర్ల దూరంలో ఈ మార్గం ఉంటుంది. ఇప్పటికే స్థల సేకరణ పూర్తయినట్టు తెలుస్తోంది. మెట్రో స్టేషన్ నిర్మాణానికి సంబంధించి మూసీ నది వద్ద ఎదురయ్యే సవాళ్లను అధికారులు పరిశీలించారు. ఎల్బీనగర్, బైరామల్ గూడ వద్ద వంతెనలు నిర్మించనున్నారు.నాగోల్ నుంచి శంషాబాద్ విమానాశ్రయం వెళ్లే మార్గంలో నిర్మించే మెట్రో స్టేషన్ ను ఎల్బీనగర్ వైపు నిర్మిస్తారు. ప్రయాణికుల సౌకర్యార్థం నాగోల్, ఎల్బీనగర్ స్టేషన్లో కలుపుతూ స్కై వాక్ నిర్మిస్తారు. నాగోల్ స్టేషన్ అనంతరం మూసీ నదిపై నిర్మించే వంతెన పై ఆనుకొని ఉన్న పెద్ద పెద్ద తాగునీటి పైపులు, భూగర్భంలో హై టెన్షన్ విద్యుత్ తీగలు ఉన్న నేపథ్యంలో.. అలైన్మెంట్ మరో పది మీటర్లు ఎడమవైపుకు జరుపుతారు.. మూసి అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని పొడవైన స్పాన్లతో పెద్దపెద్ద వంతెనలు నిర్మిస్తారు. కొత్తపేట జంక్షన్ నుంచి వచ్చే రోడ్డుకు అనుసంధానంగా చుట్టుపక్కల ఉన్న ప్రజల అవసరాల దృష్ట్యా అదనపు స్టేషన్ ను నిర్మిస్తారు. నాగోల్ ఆర్టీవో స్టేషన్, అల్కాపురి జంక్షన్ మధ్యలో విశాలమైన స్కైవాక్ నిర్మిస్తారు. కామినేని ఆసుపత్రి స్టేషన్ తర్వాత, ఎల్బీనగర్ జంక్షన్ కు దగ్గర్లో అండర్ పాస్, రెండు ఫ్లై ఓవర్ల నిర్మాణాలలో అనేక సవాళ్లు ఎదురు కానున్నాయి. ఎల్బీనగర్ జంక్షన్ కుడివైపున ఉండే కొత్త స్టేషన్ ను మెట్రో కారిడార్ -1 లోని పాత స్టేషన్ ను స్కై వాక్ తో అనుసంధానిస్తారు. బైరామల్ గూడ, సాగర్ రోడ్డు పై భారీ ఫ్లై ఓవర్ ఉన్న నేపథ్యంలో.. విమానాశ్రయానికి వెళ్లే మెట్రో లైన్ ఎత్తను మరింత పెంచనున్నారు.మరోవైపు బైరామల్ గూడ, సాగర్ రోడ్డు జంక్షన్ మెట్రో స్టేషన్ ఎత్తు తగ్గించేందుకు, మెట్రో అలైన్మెంట్ ఫ్లైఓవర్లను ప్రభుత్వం కుడివైపు నిర్మించనుంది. అలా అలైన్మెంట్ మార్చిన తర్వాత ఏర్పడిన ఖాళీ ప్రదేశంలో మెట్రో స్టేషన్ నిర్మిస్తారు. మైత్రి నగర్, కర్మాన్ ఘాట్, చంపాపేట జంక్షన్, ఓవైసీ హాస్పిటల్, డిఆర్డిఓ, హాఫీజ్ బాబా నగర్ వంటి ప్రాంతాలలో మెట్రో స్టేషన్లు నిర్మించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇవే కాకుండా చాంద్రాయణగుట్టలో ఫ్లై ఓవర్ నిర్మించనుంది. అక్కడ ఇంటర్ చేంజ్ విధానంలో మెట్రో స్టేషన్ నిర్మించనుంది. నాగోల్ నుంచి చాంద్రాయణ గుట్ట వరకు అనేక ఫ్లై ఓవర్లున్నాయి. కొన్ని ప్రాంతాల్లో జాతీయ రహదారి కూడా వెళ్తోంది. ఈ నేపథ్యంలో ప్రైవేట్ ఆస్తులను సేకరించి, మెట్రో స్టేషన్ల నిర్మాణానికి అనుగుణంగా మార్చాలని ప్రభుత్వం భావిస్తోంది

# వేగంగా విస్తరిస్తున్న బర్డ్ ఫ్లూ...

హైదరాబాద్, ఏప్రిల్ 30: జార్ఖండ్‌లో బర్డ్ ఫ్లూ వేగంగా వ్యాపిస్తుంది. దీంతో చికెన్, కోడిగుడ్ల విక్రయంపై ఆ రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధించింది. రాంచీలోని ప్రభుత్వ పౌల్ట్రీ ఫామ్‌లో బర్డ్ ఫ్లూ కేసులు కనిపించడంతో జార్ఖండ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. అదే సమయంలో, కోళ్లు, బాతులలో బర్డ్ ఫ్లూ వైరస్ ఉందని తేలడంతో ప్రభుత్వ పౌల్ట్రీ ఫామ్ హోత్వార్‌లో 1745 కోళ్లు, 450 బాతులు సహా దాదాపు 2195 పక్షులను చంపేయాలని ఆదేశించింది. రాంచీలోని హోత్వార్‌లో ఊ5ఔ1 బర్డ్ ఫ్లూ నిర్ధారణ అయిన తర్వాత రాష్ట్రం మొత్తాన్ని ప్రభుత్వం అలర్ట్ చేసింది. ప్రస్తుతం రాంచీలో కంటైన్‌మెంట్ జోన్‌ను ఏర్పాటు చేశారు. 1 కిలోమీటరు పరిధిలో ఎలాంటి కోళ్లు, బాతులు, గుడ్లు కనిపించినా.. వాటిని ఇక్కడికి తీసుకొచ్చి ధ్వంసం చేయాలని అడ్మినిస్ట్రేషన్ టీమ్ ఆదేశించింది.సాధారణ వైరస్‌ల మాదిరిగానే, ఈ వైరస్ జంతువులు, పక్షులతో పాటు మానవులకు కూడా సోకగల సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. కాబట్టి, రాంచీలోని ప్రభుత్వ పౌల్ట్రీ ఫారమ్‌లో బర్డ్ ఫ్లూ నిర్ధారణ అయిన వెంటనే, అక్కడ పనిచేస్తున్న పౌల్ట్రీ ఫామ్‌లోని 2 వైద్యులతో సహా 6 మంది ఉద్యోగులు క్వారంటైన్ చేశారు. అంతే కాకుండా పౌల్ట్రీ ఫారం పరిసర ప్రాంతాలను కంటైన్‌మెంట్ జోన్‌గా ప్రకటించారు.మరోవైపు రాంచీ నుంచి ఇతర నగరాలకు బర్డ్ ఫ్లూ వ్యాపించకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. రాంచీలోని హోత్వార్ ప్రాంతంలో చికెన్, గుడ్ల అమ్మకాలను ప్రభుత్వం వెంటనే నిషేధించింది. అంతే కాకుండా కోళ్లను ఒక చోట నుంచి మరో చోటికి తీసుకురావడం, రవాణా చేయడంపై కూడా పూర్తి నిషేధం విధించింది. అదే సమయంలో చికెన్, గుడ్లు తినవద్దని వైద్యులు సూచించారు.

# షూటింగ్ స్పాట్‌లో నాగచైతన్య టీం..

## ట్రెండింగ్‌లో తండేల్ వర్కింగ్ స్టిల్

టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య నటిస్తోన్న చిత్రం తండేల్ . చందూ మొండేటి దర్శకత్వం వహిస్తున్నాడు. రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో %చీజ%23 ప్రాజెక్టుగా తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో కోలీవుడ్ భామ సాయిపల్లవి ఫీ మేల్ లీడ్ రోల్‌లో పోషిస్తోంది.

తండేల్ డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్‌కు సంబంధించిన వార్త ఇప్పటికే అక్కినేని అభిమానులను ఖుషీ చేస్తోంది.

తండేల్ రైట్స్‌ను పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్ దక్కించుకోగా.. తండేలా స్ట్రీమింగ్ రైట్స్‌ను నెట్‌ఫ్లిక్స్ రూ.40 కోట్లకు సొంతం చేసుకుంది. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించిన వర్కింగ్ స్టిల్ ఒకటి బయటకు వచ్చింది. చైతూ, సందీప్ వేద్, జబర్దస్త్ మహేశ్, చందూ మొండేటి అండ్ టీం షూటింగ్ లొకేషన్‌లో తీసిన స్టిల్‌ను షేర్ చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది.

తండేల్ నుంచి లాంఛ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో చైతూ మత్స్యకారుడిగా మాస్ లుక్‌లో కనిపిస్తూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాడు. తండేల్‌లో సాయిపల్లవి పోషిస్తున్న సత్య పాత్ర ఇంట్రడక్షన్ వీడియో ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ మూవీలో సాయిపల్లవి శ్రీకాకుళం అమ్మాయిగా కనిపించనుంది.



తండేల్ డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఈ చిత్రంలో చైతూ అనుకోకుండా పాకిస్థాన్ పాక్ ప్రాదేశిక జలాల వెంబడి అరెస్టైన మత్స్యకారుడి పాత్రలో కనిపించబోతున్నట్టు ఇన్‌సైడ్ టాక్. తండేల్ 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా తెరకెక్కుతోంది. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. టాప్ బ్యానర్ గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. నాగచైతన్య-చందూ మొండేటి కాంబోలో రాబోతున్న మూడో సినిమా ఇది.

# వెంకీ మామను కలిసిన టాలీవుడ్ డైరెక్టర్స్!

తెలుగు చలనచిత్ర పరిశ్రమకు చెందిన దర్శకులు టాలీవుడ్ సీనియర్ హీరో విక్టరీ వెంకటేష్‌ని కలిశారు. 2024 మే 4న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియం వేదికగా..

తెలుగు ఫిల్మ్ డైరెక్టర్స్ డే జరుపుకుంటున్న విషయం తెలిసిందే. టాలీవుడ్ దర్శక దిగ్గజం దాసరి నారాయణరావు జన్మదినం (మే 4) సందర్భంగా ప్రతి ఏటా నిర్వహిస్తున్న డైరెక్టర్స్ డేని ఈ సారి ఘనంగా నిర్వహించబోతున్నారు. ఈ వేడుకకు సంబంధించి ఇప్పటికే అగ్ర హీరోలు అందరికి ఆహ్వానం అందింది. తాజాగా హీరో విక్టరీ వెంకటేష్‌కు కూడా టీఎఫ్‌డీఏ ఆహ్వానం అందించింది. వారి ఆహ్వానాన్ని స్వీకరించిన వెంకటేష్ తప్పకుండా ఈవెంట్‌కు హాజరవుతానని హామీనిచ్చారు. సాయి రాజేశ్, శైలేష్ కోలనుతో పాటు పలువురు దర్శకులు వెంకటేష్‌ని కలిసిన వారిలో ఉన్నారు. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

మరోవైపు ఇప్పటికే ఈ ఈవెంట్‌కు సంబంధించి అగ్ర హీరో మెగాస్టార్



చిరంజీవితో పాటు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, తదితర స్టార్ హీరోలు ఆహ్వానం అందుకున్నారు. మరోవైపు ఈ ఈవెంట్‌కు సంబంధించి బుక్ మై షో లో అడ్వాన్స్ బుకింగ్స్ మొదలైనట్లు టీఎఫ్‌డీఏ ప్రకటించింది.

# సత్యదేవ్ కోసం టాలీవుడ్ స్టార్ దర్శకులు..

## ఒకే వేదికపై రాజమౌళి, సుకుమార్

హీరో సత్యదేవ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'కృష్ణమ్మ' . ఈ సినిమాకు వి.వి.గోపాల కృష్ణ దర్శకత్వం వహిస్తున్నాడు.

అరుణాచల క్రియేషన్స్ బ్యానర్‌లో వస్తున్న ఈ సినిమాను కృష్ణ కొమ్మలపాటి నిర్మిస్తుండగా.. టాలీవుడ్ స్టార్ దర్శకుడు కొరటాల శివ సమర్పిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు టీజర్ విడుదల చేయగా.. ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇదిలావుంటే ఈ సినిమాను మే 10న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది.

ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండడంతో ప్రీ రిలీజ్ వేడుకను భారీ ఎత్తున్న ప్లాన్ చేశారు మేకర్స్. ఈ వేడుక కోసం టాలీవుడ్ స్టార్ దర్శకులు ఎస్ఎస్ రాజమౌళి, సుకుమార్, కొరటాల శివ, అనిల్ రావిపూడి, గోపిచంద్ మలినేని ముఖ్య అతిథులుగా రానున్నారు. ఈ విషయాన్ని చిత్రబృందం సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. ఇక ఈ వేడుకను హైదరాబాద్ మాదాపూర్ లో నిర్వహించనున్నట్లు ప్రకటించింది. అతిరా రాజీ ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తుండగా..




కాల భైరవ సంగీతం అందిస్తున్నాడు. కృష్ణనది పక్కన ఉండే ఓ చిన్న పట్టణంలో ఉండే ముగ్గురు స్నేహితుల కథ ఈ సినిమా. ఈ ముగ్గురికి ఓ విలన్‌కు మధ్య జరిగే గొడవే 'కృష్ణమ్మ'. వీరి మధ్య జరిగిన ఓ ఘటన వారి ముగ్గురి జీవితాల్ని ఎలా మలుపు తిప్పింది? ఈ క్రమంలో ఎదురైన సవాళ్లేంటి? అన్నది థియేటర్‌లో చూడాల్సిందే.

# టీటీలో దూసుకుపోతున్న అమీర్ ఖాన్ 'లాపతా లేడీస్'

బాలీవుడ్ మిస్టర్ ఫర్‌ఫెక్షనిస్ట్ అమీర్ ఖాన్ ప్రొడక్షన్‌లో వచ్చిన తాజా చిత్రం 'లాపతా లేడీస్'

అమీర్ ఖాన్ మాజీ భార్య కిరణ్ రావ్ ఈ సినిమాకు దర్శకత్వం వహించింది. జమ్తారా వెబ్‌సిరీస్ ఫేమ్ స్పర్శ్ శ్రీవాస్తవ్ ఈ మూవీలో హీరోగా నటించగా.. భోజ్‌పురి నటుడు రవి కిషన్ కీలక పాత్రలో మెరిశాడు. ఈ సినిమా మార్చి 1న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది.

ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతున్న విషయం తెలిసిందే. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ సినిమా ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతుంది. అయితే ఈ సినిమా థియేటర్‌లోనే కాకుండా ఓటీటీలో కూడా రికార్డు వ్యూస్‌తో దూసుకుపోతుంది. ఈ సినిమా ఏప్రిల్ 26నే ఓటీటీలోకి రాగా.. సినిమా చూసిన ప్రేక్షకులు మూవీపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

ఈ సినిమా కథ విషయానికి వస్తే.. కొత్తగా పెళ్లి అయిన ఓ జంట పెళ్లి అనంతరం ఇంటికి వస్తుండగా మధ్యలో తన భార్య మిస్ అవుతుంది. అయితే ఈ విషయం తెలియక వరుడు తన భార్య అనుకుని వేరే అతడి భార్యను ఇంటికి తీసుకువస్తాడు. తీరా ఇంటికి వచ్చిన చూసిన అనంతరం తన భార్య కాదని షాక్ అవుతాడు. దీంతో తన భార్య పోయిందని పోలీస్ స్టేషన్ లో కంప్లయింట్ ఇస్తాడు. అయితే



తన భార్య ఎలా మిస్ అయ్యింది. తన భార్య స్థానంలో వచ్చిన అమ్మాయి ఎవరు. ఆ తర్వాత ఏర్పడిన పరిస్థితులు ఏంటి అనే స్టోరీతో ఈ సినిమా వచ్చింది. 2001లో గ్రామీణ ప్రాంతానికి చెందిన ఇద్దరు యువ వధువులు రైలు ప్రయాణంలో తప్పిపోయిన సంఘటన ఆధారంగా ఈ సినిమా రాగా దాదాపు పన్నెండేళ్ల విరామం తర్వాత ఈ సినిమాతో కిరణ్ రావ్ మెగాఫోన్ పట్టింది. ఆమె చివరగా 2010లో దోబీ ఘాట్ అనే చిత్రానికి దర్శకత్వం వహించింది. ఈ చిత్రం అప్పట్లో ఇంటర్వెల్ లేకుండా తీసిన మూవీగా రికార్డు సాధించింది.

# కల్కి టైటిల్ వెనక అసలు కథ ఏంటో తెలుసా..

## దర్శకుడు నాగ్ అశ్విన్ ఏమన్నారంటే?

ప్రభాస్ నటిస్తున్న 'కల్కి 2898ఏడీ' చిత్రం జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. కొద్దిరోజుల క్రితం విడుదల చేసిన డేట్ అనౌన్స్‌మెంట్ పోస్టర్ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. భారతీయ పురాణేతిహాసం మహాభారతం, సైన్స్ అంశాల కలబోతగా ఓ సరికొత్త ప్రపంచాన్ని సృష్టిస్తూ దర్శకుడు నాగ్‌అశ్విన్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన వీఎఫ్ఎక్స్ సదస్సులో పాల్గొన్న నాగ్‌అశ్విన్ 'కల్కి' సినిమా కథ తాలూకు పలు సందేహాలకు సమాధానాలు ఇచ్చాడు. రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ సందర్భంగా విడుదల చేసిన ప్రచార చిత్రాన్ని ఉదహరించిన ఓ జర్నలిస్ట్ 'హాలీవుడ్ 'డ్యూన్' సినిమాతో 'కల్కి'కి ఏమైనా సంబంధం ఉందా?' అని ప్రశ్నించగా, దీనిపై నాగ్‌అశ్విన్ స్పందిస్తూ 'రెండు చిత్రాల పోస్టర్స్‌లో ఇసుక బ్యాక్‌గ్రౌండ్ కనిపిస్తుంది. అందుకే పోలిక తీసుకొస్తున్నారు. నిజానికి రెండూ పూర్తి భిన్నమైన కథలు' అని చెప్పారు. సినిమా టైటిల్ గురించి నాగ్‌అశ్విన్ మాట్లాడుతూ 'మహాభారతం చివర్లో మొదలై



రానున్న 2898 ఏడీలో ముగిసే కథ ఇది. అందుకే ఆ టైటిల్ పెట్టాం. 6000 ఏళ్ల కాలవ్యవధి వరకు నడిచే కథ ఇది' అని వివరించారు. ప్రస్తుతం ఈ సినిమా నిర్మాణానంతర కార్యక్రమాలను జరుపుకుంటున్నది.

# అందరికీ నచ్చే ఆ ఒక్కటీ అడక్కు: దర్శకుడు మల్లి

'పెళ్లి చుట్టూ ఎలాంటి ఎమోషన్స్ ఉంటాయి? ఆ ఎమోషన్స్‌ని కొందరు ఎలా క్యాష్ చేసుకుంటున్నారు? ఈ ప్రశ్నలకు వినోదాత్మక సమాధానం మా 'ఆ ఒక్కటీ అడక్కు'.

అందరూ కనెక్టయ్యే కంటెంట్ ఇది' అంటున్నారు దర్శకుడు మల్లి అంకం. ఆయన దర్శకునిగా పరిచయం అవుతున్న చిత్రం 'ఆ ఒక్కటీ అడక్కు'. అల్లరి నరేశ్, ఫరియా అబ్దుల్లా జంటగా నటించారు. రాజీవ్ చిలక నిర్మాత. మే 3న సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో దర్శకుడు మల్లి విలేకరులతో ముచ్చటించారు. 'పెళ్లి గురించి అందరూ తేలిగ్గా అడిగేస్తారు. కానీ తీసుకునే వాళ్లు దాన్ని చాలా సీరియస్‌గా తీసుకుంటారు. కుటుంబానికి కూడా అదో బాధ. ఆ ఉద్వేగాన్నే కామెడీతో చెప్పాం.

అలాగే పెళ్లి సంబంధాల విషయంలో ఎంత జాగ్రత్తగా ఉండాలో ఈ సినిమాలో చూపించాం. పెళ్లి గురించి అడిగినప్పుడు హీరో చెప్పే సమాధానమే 'ఆ ఒక్కటీ అడక్కు'' అని తెలిపారు మల్లి. నాలుగు సినిమాలతో బిజీగా ఉన్న నరేశ్, కామెడీ కథ అనేసరికి ముందు అంత ఉత్సాహం చూపించలేదని, అయితే కథ చెప్పడం మొదలుపెట్టాక, ఫస్టాఫ్ వినగానే 'మనం ఈ సినిమా చేస్తున్నాం' అనేసి షేక్ హ్యాండిచ్చారని, తను ఓకే చేసిన ప్రాజెక్టులను వెనక్కు నెట్టి మరీ ముందు ఈ సినిమా చేశారని, అంతలా ఈ కథ నరేశ్‌ని ఆకట్టుకుందని



మల్లి చెప్పారు. 'ఫరియా అందంతోపాటు కామెడీ టైమింగ్ ఉన్న నటి. ఇందులో కథను మలుపుతిప్పే పాత్ర ఆమెది. అబ్బూరి రవిగారు మాటలు ఆకట్టుకునేలా ఉంటాయి.


గోపీసుందర్ పాటలు అద్భుతంగా ఉంటాయి. ఈ కథకు కావాల్సిన బడ్జెట్‌ని సమకూర్చి, సినిమా బాగా రావడానికి కారకులు మా నిర్మాత రాజీవ్ చిలకగారు. ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటాను' అన్నారు. మల్లి అంకం.

# బాక్ కథేంటి? తనేం చేసింది?.. థియేట్రికల్ ట్రైలర్ విడుదల

'అరణ్మనై' సిరీస్ నుంచి రానున్న నాలుగవ చిత్రం 'అరణ్మనై 4'. ఈ చిత్రం 'బాక్' పేరుతో మే 3న తెలుగులో విడుదల కానుంది.

సుందర్.సి స్వీయదర్శకత్వంలో నటించిన ఈ చిత్రంలో తమన్నా భాటియా, రాశీఖన్నా కథానాయికలు. ఖుష్బు సుందర్, ఏసీఎస్ అరుణ్‌కుమార్ నిర్మాతలు. ఈ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్ హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఇందులో భాగంగా థియేట్రికల్ ట్రైలర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ' వినోదమే ప్రధానంగా రూపొందిన చిత్రం 'బాక్'.

కుటుంబప్రేక్షకులను కూడా నచ్చే సినిమా ఇది. చిన్నపిల్లల నుంచి మహిళల వరకూ అందరినీ అలరించిన సిరీస్ 'అరణ్మనై'. ఈ సినిమాతో మరో సూపర్‌హిట్ ఇవ్వనున్న మా దర్శకుడు సుందర్.సికి థ్యాంక్స్. దర్శకుడు చెప్పింది అర్థం చేసుకొని నటించే ఆర్టిస్టులు ఈ సినిమాకు కుదిరారు. సాంకేతికంగా కూడా ఈ సినిమా నెక్స్ట్ లెవల్లో ఉంటుంది. అస్సామీ జానపదంలో 'బాక్' అనే దెయ్యం ఉండేదని ఈ స్క్రిప్ట్ రీసెర్చ్‌లో




సుందర్ తెలుసుకున్నారు. అసలు ఆ 'బాక్' కథేంటి? తనేం చేసింది? అనేది ఈ సినిమా చూస్తే తెలుస్తుంది' అని ఖుష్బు సుందర్ చెప్పారు. ఇంకా తమన్నా, రాశీఖన్నా, కోవైసరళ, నిర్మాత జాన్వీ నారంగ్ కూడా మాట్లాడారు.

# గేమ్ ఛేంజర్ షూటింగ్ సంగతేంటి..?

## రాంచరణ్ టీం నయా అప్‌డేట్ ఇదే

టాలీవుడ్ స్టార్ యాక్టర్ రాంచరణ్ టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం గేమ్‌ఛేంజర్ . స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. పొలిటికల్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. శంకర్ తన కూతురు వెడ్డింగ్ నేపథ్యంలో షూటింగ్‌కు విరామం తీసుకున్న విషయం తెలిసిందే.

అయితే తాజాగా ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించిన ఆసక్తికర వార్త తెరపైకి వచ్చింది.

నేడు గేమ్ ఛేంజర్ కీలక షెడ్యూల్ పూర్తయింది. సునీల్, నవీన్ చంద్ర, రాంచరణ్‌పై వచ్చే సన్నివేశాలను చిత్రీకరించినట్టు ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు కొత్త షెడ్యూల్‌ను మే 1 నుంచి చెన్నైలో మొదలుపెట్టనున్నారని సమాచారం. ఈ షెడ్యూల్‌లో యాక్షన్ ఎపిసోడ్స్‌ను చిత్రీకరించనున్నారట.

ఈ చిత్రంలో రాజోలు సుందరి అంజలి, టాలీవుడ్ యాక్టర్లు నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ నటుడు హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్టర్లు ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరాయ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర




క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తున్నారు.

గేమ్ ఛేంజర్‌కు పాపులర్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తుండగా.. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ అందిస్తున్నారు. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానున్న ఈ చిత్రానికి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# వేసవిలో గణేశా ఆగమనం

ఆనంద్ దేవరకొండ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'గం..గం..గణేశా'. ఉదయ్‌శెట్టి దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రాన్ని కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మిస్తున్నారు. మే 31న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా సోమవారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఓ కొండ అంచున నిలబడి ఉన్న ఆనంద్ దేవరకొండ గన్ ఫైర్ చేయడం..ఆ గన్ నుంచి గులాబి రేకులు బయటకు వస్తున్నట్లు డిజైన్ చేసిన పోస్టర్ ఆసక్తిని రేకెత్తిస్తున్నది.

సరికొత్త కాన్సెప్ట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కించామని, ఈ వేసవిలో ప్రేక్షకులకు కొత్త అనభూతినందిస్తుందని చిత్ర బృందం పేర్కొంది. ప్రగతి శ్రీవాస్తవ, కరిష్మా, వెన్నెల కిషోర్, జబర్దస్త్ ఇమాన్యూయల్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: ఆదిత్య జవ్వాడి, సంగీతం: చేతన్ భరద్వాజ్, రచన-దర్శకత్వం: ఉదయ్‌శెట్టి.



Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**